www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

బుధవారం 30- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 223 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

యాదాద్రిలోని ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో

## భారీ పేలుడు..

నలుగురికి గాయాలు



2వ పేజిలో..

TV3 CHANNEL

భారాస నేతల నిర్లక్ష్యమే

**'కాళేశ్వరం'ని దెబ్బతీసింది**

మంత్రి ఉత్తమ్

2లో.

# మంచినీటి జాడేది..?



తాగునీటికి జనం తిప్పలు

## జోరుగా మినరల్ వాటర్ దందా

నాణ్యత ప్రమాణాలు నిల్

గవర్నమెంట్ ఆఫీసర్స్ డల్



మానవ జీవన మనుగడుకు కావలిసిన అత్యవసరమైనవి గాలి, నీరు. గాలి పట్టణ ప్రాంతాల్లో వాహనాల అతి వినియోగం వల్ల కలుషితం అయినప్పటికి పల్లెల్లో వాతావరణం బాగానే ఉంది. ఇక నీటి విషయానికొస్తే పట్టణాల్లో, గ్రామాల్లో నీటి నాణ్యత తగ్గిందనే చెప్పవచ్చు. పూర్వం నుంచి ప్రజలు పట్టణాల్లో ప్రభుత్వ ద్వారా సరఫరా చేస్తున్న కుళాయి నీళ్లనే వాడే వారు ఇప్పుడు వాటి నిర్వహణ సరగా లేక, తాగునీరు నాణ్యత తగ్గి రుచిగా లేక జనం మినరల్ వాటర్ మీదనే ఆధారపడుతున్నారు.

-కరీంనగర్ బ్యూరో (నినాదం)

ఇక పల్లెల్లో సైతం గతంలో ఇంటి వద్ద సేద బావులు, చేతిపందు నుంచి వచ్చే నీటినే వినియోగించే వారు కానీ మారుతున్న పరిస్థితులు వాతావరణంలో మార్పుల కారణం వల్ల భూగర్భ జలాలు అడుగంటడం వల్ల నీరు భూమి లోపలికి వెళ్లడంతో నీటి సాంద్రత, రుచి తగ్గిపోవడంతో జనం మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. ప్రజలు మినరల్ వాటర్‌పైనే ఆధారపడ్డారని గ్రహించిన వ్యాపారులు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి గ్రామాల్లో ఒక టిన్ ధర సుమారు 15 నుంచి 25 రూపాయలకు అమ్ముతున్నారు. దీంతో ప్రతి కుటుంబంలో నెలకు



సుమారు 300 నుంచి 500 వరకు ఆర్థిక భారం పడుతోంది. అయినప్పటి మినర్ వాటర్ అమ్మే వ్యాపారులు ప్లాంట్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోడంతో ఒక్కోసారి చెత్త చెదారం, నాచు లాంటివి వస్తాయని, వాటర్ బోరు నీళ్లలాగా ఉంటాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. తప్పని సరి పరిస్థితుల్లోనే ఈ వాటర్ వినియోగిస్తున్నామని, ఆర్థిక భారం కూడా ఎక్కువైతున్నదని పేర్కొంటున్నారు.

**విచ్చల విడిగా మినరల్ వాటర్ ప్లాంట్లు.**

ప్రజలు అవసరాలను ఆసరాగా చేసుకున్న వ్యాపారులు గల్లీకొక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కాని వాటి నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదు. నాసిరంగా నిర్వహించడం వల్ల ఒక్కోసారి కలుషితమైన నీరు, రుచి నాణ్యత లేని నీరు తెస్తారని

2

కాశ్మీర్‌లో మరిన్ని

## ఉగ్రదాడులు

ఇంటిలిజెన్స్ హెచ్చరికలు



**న్యూఢిల్లీ, (నినాదం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం



**తిరుపతి, (నినాదం):** నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్‌లో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్‌గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగ రాజు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడేలతో కలిసి పాల్గొన్నారు.

02

## నేడు టెన్త్ ఫలితాలు

ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతోపాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి.

02



మిస్ వరల్డ్ పోటీలకు

# పటిష్ట ఏర్పాట్లు

**హైదరాబాద్,(నినాదం):** మిస్ వరల్డ్ పోటీలను అయతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న సూచించారు.

లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు

చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

02



## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న

పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు

పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

02



**అమరావతి, (నినాదం):** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు *90* శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను రేపటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "రూ.*43* వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది.

మతం పేరుతో చంపేస్తుంటే

## చూస్తూ ఊరుకోవాలా?

కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం

ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు

మధుసూధన్‌రావు కుటుంబానికి రూ. 50లక్షల సాయం

మృతులకు జనసేన పక్షాన సంతాపం

కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్

**మంగళగిరి,(నినాదం):**



కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సింఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

జిల్లావైద్యాధికారినికి

## రక్షణ కల్పించాలి

దాడికి యత్నించినవారిని శిక్షించాలి

స్వామి, తన అనుచరులపై చర్యలు తీసుకోవాలి

డా.అనిల్ కుమార్ రిజిస్ట్రేషన్ రద్దుచేయాలి

డిఎంహెచ్ ఐక్యకార్యాచరణ సమితి బాధ్యులు



**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 29 (నినాదం)** జిల్లా వైద్యాధికారి జి అన్నా ప్రసన్న కుమారికి కొందరితో ప్రాణహానీ ఉందని, తక్షణమే ఆమెకు రక్షణకల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ సమితి బాధ్యులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి సమితి ఆధ్వర్యంలో జిల్లా టిఎన్జిఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ వినతిపత్రం అందజేసారు. రెండురోజుల క్రితం అధికారి ప్రసన్నకుమారిపై జరిగిన దాడి యత్నం వివరాలను సదరు లేఖలో పేర్కొన్నారు. శనివారం తన విధి నిర్వహణలో బాగంగా డా.ప్రసన్నకుమారి గోదావరిఖని లోని ఓ ప్రయివేటు హాస్పిటల్ ను తనిఖీ చేసేందుకు వెళ్లారన్నారు. ఈ క్రమంలో హాస్పిటల్‌లో అనుమతి లేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్‌ను గుర్తించినట్లు తెలిపారు. పై కారణంగా హస్పిటల్ బాధ్యులపై ఆమె చర్యలకు ఉపక్రమించగా వారు గొడవకు దిగటమే కాకుండ ఐఎంఏ డాక్టర్లు,ఇతర వ్యక్తులను పిలిపించి తన విధులకు ఆటంకము కలిగించారన్నారు. కనుక సదరు హాస్పిటల్ బాధ్యులుగా ఉన్న సంబంధిత ప్రభుత్వ డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా ఈ దౌర్జన్యములో పాల్గొన్న మాజీ మేయర్ డా. బి. అనిల్ కుమార్‌పై తగు చర్యలు తీసుకుంటూ రిజిస్ట్రేషన్ ను రద్దునకు మెడికల్ కౌన్సిల్ బోర్డుకు సిఫారసు చేయాలని కోరారు. ఇందులో పాల్గొన్న మహాంకాళి స్వామి, అతని అనుచరులు, హాస్పిటల్ రిసెప్షనిస్ట్ ఆనంద్ పైనా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డిఎంహెచ్ఓ పై అక్రమ కేసు బనాయించిన ఆనంద్ తన కేసు ఉపసంహరించుకోవలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి.శ్రీరాములు,డాక్టర్ బి.కిరణ్ కుమార్, వీరగోని శ్రీనివాస్ టిఎన్జిఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు, ఉమమహేశ్వర్, టిజిఓ.హెల్త్ ఫోరం అధ్యక్షులు, దేవీ సింగ్, రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ ల ఫోరం అధ్యక్షులు, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు, కె.రమేష్, టి.రాజేష్, సాలమ్మ, దాయామని, ఎన్‌హెచ్ఎమ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతిలో ప్రధాని పర్యటనకు

## 90 శాతం ఏర్పాట్లు పూర్తి

మంత్రి నారాయణ

05






IN THE COURT OF THE HON'BLEI ADDL JUNIOR CIVIL JUDGE- CUM VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR

O.S. NO 330 OF 2025

Between:-
Mrs. Salvakam Chandrakalaand others ....Plaintiffs
AND
The ThasildarAbdullapurmet and All concerned ...defendants

Notice to All concerned:
It is to bring to the notice of general public, that above named Plaintiffs have instituted the above suit to declare the Plaintiffs status as legal heirs of Late. Salvakam Radhakrishnaand entitled to the suit scheduled property mentioned below, anyone having any objections what-so-ever may raise the objection before the Hon'blel Addl Junior Civil Judge-CUM VII Addl Judicial Magistrate Of First Class atRanga Reddy District, Hayathnagar on 12.06.2025 at. 10.30 AM either in person or through Advocate, failing which the matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY
All that the H.No.3-31/1 consisting G+2 Floors over Plot No.14 admeasuring 148 Sq.Yds in Sy.No.258/A situated at Kammaguda Village, Abdullapurmet Revenue Mandal (previously HayathnagarMandal), Ranga Reddy District and bounded by:-
North:Plot No.13, South:18' Wide Road, East:20' Wide Road,West :Neighbours Plots
(BY ORDER OF THE COURT)

R.ANILREDDY
P.KAVYAKRUTHI
L.RAJAVARDHAN REDDY
ADVOCATES

నేడు విజయవాడకు

# సిఎం రేవంత్

## దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజర్రై.. వధూవరులను ఆశీర్వదించన ్నున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి.. కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు..

# రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అన ుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చా మని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్క రించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలి పారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భు తమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిం ద న్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగ పడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుం దన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందు లోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధా వులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభా రతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చా మన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రం లోని నాలుగు మం డలాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టంపై రాష్ట్రంలోని అన్నీ మండలాల్లో అవగా హన సదస్సులను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసా ధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరి ష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నా య న్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరి ష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరి ష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందిం చినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**రైతులకు భూ భారతి వరం....**

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి. కొండ సురేఖ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువ చ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రం గా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

shubham

శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కో. లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ IV, గుర్గావ్-122015 (హర్యానా)
ఫోన్: 0124-4212530/31/32, ఇ-మెయిల్: customercare@shubham.co వెబ్‌సైట్: www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా పరిగణించబడును)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ నమోదిత కార్యాలయం 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి, అన్సల్ ఇంపీరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైనా విహార్, న్యూ ఢిల్లీ-110028 (ఇకమీదట SHDFCL గా పిలువబడును) సెక్యూర్డు క్రెడిటార్‌చే మీ రుణ ఖాతాను NPAగా ప్రకటించబడినదని మీ దృష్టికి తీసుకరావడమైనది. మరియు SHDFCLకు మీ రుణానికి సంబంధించి రుణబకాయి మొత్తాన్ని మీరు చెల్లించవలసి ఉంది. అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొ॥లగు వాటితో కలిపి సదరు మొత్తంపై ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీని మీరు చెల్లించవలసి ఉంది. అందువలన ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా SHDFCLకు మీ రుణ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అధికారాలను వినియోగించుకొనుటకు SHDFCL వారికి పూర్తి అధికారములు కలవు. రుణగ్రహీతలు మరియు సెక్యూర్డు ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణం నెం./ రుణగ్రహీత(ల) పేరు | దరఖాస్తుదారు చిరునామా | డిమాండ్ నోటీసు తేది& మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి |
|---|---|---|---|---|
| 1 | 0WGL2301000005057074 మంద వినయ్ కుమార్ ఇస్సంపల్లి చైతన్య | ఇం.నెం. 8-2-555/ఏ, 2వ అంతస్తు, బూద్ ఖాన రోడ్ నెం. 7, బంజారాహిల్స్, హైదరాబాద్, వాటర్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ-500034 | 22-04-2025 & Rs.13,05,042/- | తెలంగాణ-506112, మహబూబాబాద్, కేసముద్రం మండలం, ఉప్పర్‌పల్లి గ్రామం, 1990.44 చ.అ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 5-71. సరిహద్దులు: తూర్పు: పోలెపాక ఉప్పలయ్య ఇల్లు, పడమర: గ్రామ పంచాయితీ రోడ్, ఉత్తరం: మంద వీరయ్య ఇల్లు, దక్షిణం: లేట్ మంద ఆనందం ఇల్లు. |
| 2 | 0APT2303000005060600, మెగావత్ మంజుల, మెగావత్ నరేష్ | 1-127, నర్సంపల్లె, వర్గల్ మండలం, నర్సంపల్లె నాచారం మెదక్ వాటర్ ట్యాంక్ దగ్గర, మెదక్, తెలంగాణ-502325 | 22-04-2025 & Rs.9,79,758/- | తెలంగాణ-502334, మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, నర్సంపల్లె గ్రామం, 2340 చ.అ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 1-2/27/2. సరిహద్దులు: తూర్పు: మెగావత్ దాసు ఇల్లు, పడమర: మెగావత్ దాసు ఖాళీ స్థలం, ఉత్తరం: 18' వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: మెగావత్ లక్ష్మణ్ ఇల్లు. |

ప్రదేశము : తెలంగాణ
తేది : 29.04.2025

అధీకృత అధికారి
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

## పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోదీ అధ్యక్షతన సమా వేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినెట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణ యాలపైనా చర్చించే అవకా శం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహిం చనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధ వారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబి నెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమే ధానికి పాల్పడిన ముష్క రులను శిక్షిం చడంతోపాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడ తామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహ రించాలని నిర్ణయించింది. దౌత్య సం బంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరో వైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమో దీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణ యా లను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈసమా వేశం జరిగింది. ఇదిలా వుంటే పహ ల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆం క్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్య లకు సిద్ధమైన ట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉం టుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రి క్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతు న్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు-సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.ఇక నుంచి పదో తర గతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు,గ్రేడ్లు ఇవ్వను న్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు.మార్కుల మెమోలపై సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

యాదాద్రిలోని ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో

# భారీ పేలుడు..

## నలుగురికి గాయాలు

యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఓ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భారీ పేలుడు ధాటికి గాయాలపాలైన నలుగురిని ఆస్పత్రికి తరలించారు. భారీ పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో మరో ఇద్దరు గల్లంతు కాగా.. వారి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలిస్తున్నారు.

పరిశ్రమను తొలగించాలని స్థానికుల ధర్నా

తాజా ఘటనతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ వద్ద స్థానికులు ధర్నాకు దిగారు. పేలుడు పదార్థాల పరిశ్రమను అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ ముందే బైఠాయించి నిరసన తెలుపుతున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా

## మోడీ తీరుపై మండిపడ్డ జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోదీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు సోమవారం ప్రధాని మోడీ లేఖ రాశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. ఈ క్లిష్ట సమయంలో,. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా ఉంటామని భారతదేశం చూపాల్సి వుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత పార్లమెంట్ సెషన్ దాడిపై ఉమ్మడి వైఖరిని వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉంటుందని, పరిస్థితిని ఎదుర్కొనే సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తుందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. ఐక్యత, సంఘీభావంపై ప్రతిపక్షాల నమ్మకాలు ఈతరుణంలో అత్యవసరమని గుర్తించారు.

# మంచినీటి జాడేది..?

ప్రజలు వాపోతున్నారు. వాటర్ ప్లాంట్లు ఎక్కువకావడంతో అధికారుల పర్యవేక్షణ సైతం కొరవడిందని పేర్కొంటున్నారు . పెరిగిన వాటర్ ప్లాంట్లకు తగినట్లుగా అధికారులకు తనిఖీలు చేస్తే వ్యాపారుల్లో భయం ఉండి నాణ్యమైన నీటిని అందించే వారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు తగు తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.

భవిష్యత్తు భారం.

ప్రైవేట్ మినరల్ వాటర్ దాందాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తాగునీటిని కొనడం భారంగా మారుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సగం ఆదాయం నీటి కొరకే కేటాస్తే జీవనం ఏ విధంగా సాగుతుందని దిగులు చెందుతున్నారు.దీనిపై ప్రభుత్వ స్పందించి గ్రామాల్లో గ్రామానికొక మినర్ వాటర్ ప్లాంట్, పట్టణాల్లో కాలనీకి ఒకటి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.కొన్ని గ్రామాల్లో స్వచ్ఛందంగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతాగు నీటి సమస్య తీర్చుకునేందుకు కొన్ని గ్రామాల్లో ప్రజలు సొంతంగా డబ్బులు జమ చేసుకుని స్వచ్ఛందంగా మినర్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నారు. కాని కొన్ని సాంకేతిక కారణాల వల్ల, వాటి నిర్వహణ భారం కావడంతో అవి పని చేయకుండా అయ్యాయి.మళ్లీతా గు నీటి సమస్య ఎప్పటిలాగే మారిందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వమే మంచినీరందించాలి..**

తీవ్ర తాగునీటి కొరత ఏర్పడడం, మినరల్ వాటర్ వ్యాపారం విచ్చలవిడిగా పెరిగిపోవడంతో భవిష్యత్తుపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజల మౌలిక సదుపాయాల్లో ఒకటైన తాగునీటి సౌకర్యాన్ని ప్రభుత్వమే అందించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు మంచినీటిని కూడా ప్రభుత్వం అందిం చకపోతే ఇక ప్రభుత్వాలు ఉండేందుకు అంటూ వారు ప్రశ్నిస్తు న్నారు మినరల్‌వాటర్ ప్లాంట్ల దందాను అని కట్టి అధికారులు తాగునీటి సరఫరాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భారాస నేతల నిర్లక్ష్యమే

# 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది: ఉత్తమ్




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే.. ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందన్నారు.

"వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది.

తుమ్మిడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు.అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయింది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

# తోణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి


## ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు: మంత్రి సీతక్క



**వరంగల్, (నినాదం):** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుం టాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబ ద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాం గానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరి ష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది. కాగా.. తెలం గాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటు న్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామా గ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తు న్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజా సంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొలేరో

## ఇద్దరి మృతి



**వరంగల్, (నినాదం):** గద్వాలలో బొలేరో వాహనం బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన బస్టాప్‌లో నిలబడి ఉన్న నర్సింగ్ విద్యార్థినుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థినులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం కొందరు నర్సింగ్ విద్యార్థినులు కాలేజీ ముగిసిన తర్వాత హాస్టల్‌కు వెళ్లేందుకు బస్టాప్‌లో నిలబడి ఉండగా.. వారిపైకి వాహనం దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ఈ ఘటనతో అక్కడు న్నవారంతా కేకలు వేయడంతో భీతావహ వాతావరణం నెలకొం ది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా కేంద్రంలో పాత ఎస్పీ ఆఫీసులో ఏర్పాటుచేసిన నర్సింగ్ కాలేజీకి చెందిన విద్యార్థి నులు తమ హాస్టల్‌కు వెళ్లేందుకు కొత్త హౌసింగ్ బోర్డ్ టర్నింగ్ బస్‌స్టాప్ వద్ద వేచి ఉండగా బొలేరో వాహనం ఒక్క సారిగా దూసుకొచ్చింది. దీంతో ఇద్దరు విద్యార్థినులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు విద్యార్థినులు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అలాగే, ఈ బస్టాప్ వద్ద బస్సు/ఆటో కోసం ఎదురుచూస్తోన్న మరో ఇద్దరు చిన్నారులకు సైతం తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. బొలెరో వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన జరిగిన వెంటనే అతడు పరారయ్యాడు. ఈఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ టి. శ్రీనివాసరావు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన నర్సింగ్ విద్యార్థినులు మక్తల్‌కు చెందిన మహేశ్వరి, వనపర్తికి చెందిన మనీషా శ్రీగా గుర్తించారు.

**మంత్రి దామోదర రాజనర్సింహా తీవ్ర దిగ్భ్రాంతి**

ఈ ప్రమాద ఘటనపై మంత్రి దామోదర రాజనరసింహా విచారం వ్యక్తం చేశారు. ఇద్దరు నర్సింగ్ విద్యార్థినుల మృతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన విద్యార్థినులకు వైద్య సాయం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

## పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు..

### పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం):** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యా ఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పై వేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టం చేసిం ది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రా యపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

ఇక, సాం కేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవ హారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చిం చుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పే ముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నా రన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీ పడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది.

# వాటా కోసం ఆయన పోరాటం స్ఫూర్తిదాయకం.. కేటీఆర్

సాగునీటి వాటా కోసం ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని ఆర్ విద్యాసాగర్ రావు ను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా పని చేసిన విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సాగునీటిరంగ నిపుణులు ఆర్ విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో నది జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న వివక్షను, జల దోపిడీని ప్రజలకు అర్థమయ్యే భాషలో సులువుగా వివరించిన మేధావి మన విద్యాసాగర్ రావు అని కొనియాడారు. తెలంగాణ జనహృదయాల్లో ఒక జలవిజ్ఞాన నిధిగా, నీళ్ళ సారుగా నిలిచిపోయిన వారు సాగునీటి రంగంలో చేసిన కృషి అనితరసాధ్యమని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం వారి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని కీర్తించారు.అంతేగాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, కేసీఆర్ ఆహ్వానంతో విద్యాసాగర్ రావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా సేవలందించారని, అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో విలువైన సలహాలు, సూచనలు అందించారని చెప్పారు. ఇక విద్యాసాగర్ రావు మరణం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం, ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా డిండి ఎత్తిపోతల పథకానికి ఆయన పేరు పెట్టిందని, విద్యాసాగర్ రావు జన్మస్థలం జాజిరెడ్డిగూడెంలో ఆయన పేరు మీద ఒక సబ్‌మార్కెట్ యార్డును నిర్మించిందని కేటీఆర్ వివరించారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ... బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400051. 022 4241 0400. 022 4060 3100. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ...
తేది: 29.04.2025 ప్రదేశం: సూర్యాపేట — సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SMFG Grihashakti
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ... 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర, బయానా | ఇ-వేలం తేదీ & సమయం | బయానా దాఖలు చేయుటకు ఆఖరి తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | రుణ నెం.లు 607307510618752 & 607307210574963 | తెలంగాణ - 503165, నిజామాబాద్, ... | రూ. 29,80,000/- రూ. 2,98,000/- | 22.05.2025 ఉ॥ 11.00 గం॥ | 21.05.2025 |

(https://BidDeal.in & https://www.grihashakti.com/pdf/E-Auction.pdf) ... 9176914699, Girish.Kumar2@grihashakti.com ... 9920697801, Niloy.Dey@grihashakti.com
ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ, తేదీ: 28.04.2025 — సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్: ... హైదరాబాద్ - 500081. టెలిఫోన్ నెం: 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com
స్వాధీనత ప్రకటన
... సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు ... హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ...

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | మొత్తం రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనత తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | ... (రుణగ్రహీత) ... (సహ-రుణగ్రహీత) | 31-మే-2024* నాటికి రూ. 3,04,45,698/- | 24-జూన్ -2024 | 25-ఏప్రిల్ -2025 (భౌతిక స్వాధీనత) | తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, ... కొల్లూర్ గ్రామంలోని సర్వే నెం.లు 91, 216, 217, 222, 223, 224, 225, 226, 227 ... 350 ... 4254 చ.అ.లు ... విల్లా నెం. 74 ... పడమర: రోడ్డు. |
| 2 | ... శ్రీ నిజాంపట్నం నాగేంద్ర వర ప్రసాద్ (సహ-రుణగ్రహీత) | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ. 61,87,019/- (రూపాయలు అరవై ఒక్క లక్షల ఎనభై ఏడు వేల పంతొమ్మిది మాత్రమే) | 23-మార్చి -2024 | 25-ఏప్రిల్ -2025 (భౌతిక స్వాధీనత) | ... 165 చ.గ.లు లేదా 137.9 ... 948 చ.అ.లు లేదా 88.07 చ.మీ.లు, ... 180 చ.అ.లు ... 10 మీ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ... పడమర: విల్లా నెం.72. |

* భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు / లేదా తీరేవరకు.
అయినప్పటికీ పైన తెలిపిన రుణగ్రహీత/లు పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి పైన తెలిపిన రుణ... సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారములను వి... స్థిరాస్తి(ల)ను/ సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పైన తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(ల)ను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి/ల పై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌డిఎఫ్‌సి వారికి తనఖా క్రింద వర్తించును.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/ల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.
తీసిన పంచనామా కాపీలు మరియు చేసిన జాబితా దిగువ సంతకందారు వద్ద లభించును మరియు సదరు రుణగ్రహీత(లు) ఏదేని పని దినమున కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సంబంధిత కాపీని సేకరించవల్సిందిగా కోరబడుతున్నారు.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-ఏప్రిల్-2025 — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున సం/- అధీకృత అధికారి
రిజిస్టర్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి- 400013

# పారిశ్రామిక రంగంలో..
# తెలంగాణ అగ్రగామిగా నిలవాలి

## •మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం) :** పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విధి వక్రీకరించింది..
# మంచానికే పరిమితమయ్యాడు

- •తాటిచెట్టు పైనుంచి పడి వెన్నెముకకు గాయం
- •ఆర్థిక ఇబ్బందులో కుటుంబం..
- •ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు




**కోదాడ( అనంతగిరి),ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** రేక్కడితే గాని డొక్కాడని ఆ కుటుంబంలో విధి వక్రీకరించింది. తాటి చెట్టు పై నుండి కింద పడ్డ గీత కార్మికుడికి వెన్నుముక గాయంతో మంచానికే పరిమితమయ్యాడు. అన్ని తానే కుటుంబాన్ని నడిపిస్తున్న వ్యక్తి... మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కొట్టుమిట్టాడుతుంది. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎరకల రామస్వామి గత వారం రోజుల క్రితం జీవనభృతులో భాగంగా తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కింద జారిపడ్డాడు. హుటాహుటిన కుటుంబ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పు తీసుకొచ్చి చికిత్స చేయించారు.పరీక్షలు నిర్వహించిన వైద్యులు వెన్నుపూసకు తీవ్రమైన దెబ్బ తాకిందని. ఏటువంటి పని చేయొద్దని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు. కుటుంబం తాను పనిచేస్తేనే గడిచేది. ఇద్దరు ఆడబిడ్డలు కావడం, కుటుంబ యజమాని పూర్తిగా మంచానికి పరిమితం కావడంతో రామస్వామి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది... దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రామస్వామి, భార్య వేడుకుంటున్నాడు.

**లైసెన్స్ ఇప్పించాలని వేడుకోలు...**

గత 18 సంవత్సరాలుగా తాటి చెట్టు ఎక్కుతూ జీవనం కొనసాగిస్తున్నానని. అయినప్పటికీ కూడా గుర్తింపు లైసెన్స్ లేదని ఆయన వాపోయాడు. అనేక మార్లు దరఖాస్తు చేసుకున్నానని ఆయన ఫలితం లేదని, లైసెన్స్ లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నానని ఆయన వాపోయాడు. అధికారులు స్పందించి ప్రభుత్వ కల్లుగీత కార్మిక సంగం లైసెన్సు ఇప్పించాలని కోరుతున్నాడు...

# జిల్లాలో ఉల్లాస్..
# న్యూ ఇండియా లెట్రిసి అమలు చేయాలి

## •కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో ఉల్లాస్ న్యూ ఇండియా లెట్రిసి అమలు చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ,పంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, అదేవిధంగా జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోని వయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు,డి డబ్ల్యుఓ శిరీష, డిపిఓ దేవరాజ్, డి ఐ ఈ ఓ చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ర్యాంకులకు పెట్టింది పేరు
# సి.వి.రామన్ కళాశాల




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని సివి రామన్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు. ర్యాంకులకు పెట్టింది పేరు సి.వి.రామన్ కళాశాల అని విద్యార్థిని, విద్యార్థులు నిరూపించారు. ఇటీవల ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో ఎనిమిది మంది విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. ప్రతి ఏడాది ఈ కళాశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సివి రామన్ కళాశాలను విద్యకు మారుపేరుగా నిలిపారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సభ్యులు శాలువాలు, పూల బోకెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. సివి రామన్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.వీరయ్య, జాయింట్ సెక్రెటరీ పి. వెంకటేశ్వర్లు, కోశాధికారి కే. కుమారస్వామి, డైరెక్టర్ ఎం.ప్రకాష్, అకాడమిక్ ఇంచార్జ్ ఎం. మల్లికార్జున్ లు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** చేవెళ్ళ మున్సిపాలిటీ పరిధి లోని మల్కాపూర్ వార్డు లో ఎం ఎల్ ఏ కాలే యాదయ్య గారి చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు.10 లక్షల తో సి సి రోడ్లు పనులు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణ రెడ్డి కందవాడ బల్వంత్ రెడ్డి పి సి ఎస్ చెర్మిన్లు దేవర వెంకట్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ఏఎంసీ చెర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చెర్మన్ బేగరి రాములు మున్సిపల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ బక్కారెడ్డి యాదిరెడ్డి మాజీ ఎంపీటీసీ బక్కరెడ్డి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు కేరెల్లి కరుణాకర్ రెడ్డి దామోదర్ రెడ్డి మధుసూదన్ గుప్తా మధుసూదన్ రెడ్డి నవాపేట గోపాల్ రెడ్డి బక్కారెడ్డి యాదిరెడ్డి మాల్గాని నరేందర్ గౌడ్ గండు రవీందర్ పెద్ద రవీందర్ మల్లారెడి మాణిక్య రెడ్డి చామంతి శివరాజ్.నార్ల విఠల్.వెంకట్ రెడ్డి సయ్యద్ ఫరూక్ మోసిన్ షరీఫ్ జబ్బర్ చామంతి జంగయ్య కుమార్ మల్లేష్ రమేష్ జిలానీ ప్రభాకర్ రెడ్డి సర్దార్ నయామ్ ఊరడి రాజు నర్సింలు రాజశేఖర్ రెడ్డి రమేష్ గౌడ్ శివ భుజంగం దర్శన్ అర్జున్ పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE LIMITED
హెడ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600015.
అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ... హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) ...
1. AAP/HDB/LBNG/A000000382 &CO/CPC/CPOF/A000003841. ... డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21/12/2024 & రూ. 65,14,143/- ... స్వాధీన తేదీ: 26-04-2025
2. AP-HDB-MBNR-A000000577 & CO/CPC/CPOF/A000001419. ... స్వాధీన తేదీ: 25-04-2025; డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21/12/2024 & రూ. 16,02,117/-
3. AP-HDB-MBNR-A00000803. ... స్వాధీన తేదీ: 25-04-2025; డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21/12/2024 & రూ. 5,06,216/-
4. AP-HDB-MBNR-A000000430 &AP/HDB/MBNR/A000000659. ... స్వాధీన తేదీ: 25-04-2025; డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21/12/2024 & రూ. 10,09,460/-
5. AP/HDB/KOSG/A000000098. ... స్వాధీన తేదీ: 28-04-2025; డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21/12/2024 & రూ. 5,06,216/-
6. AP/HDB/MBNR/A000000802 & CO/CPC/CPOF/A000003962. ... స్వాధీన తేదీ: 28-04-2025; డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 16/11/2024 & రూ. 23,02,610/-
తేదీ: 30.04.2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
చెర్లపల్లి బ్రాంచ్.
... హైదరాబాద్-500051. ఫోన్: 040-29550440
ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ క్రింద తనఖాదారుల యొక్క హామీలను ...
నమోదు పోస్ట్ ... MARUTI SUZUKI DZIRE TOUR S STD (0) CNG COLOUR - PEARL ARCTIC WHITE Chassis No. MA3EJKD1SOOD19565L, ENGINE No. K12MN2455719 VEHICLE NO. TS08UK0683
| | | |
|---|---|---|
| రుణ మొత్తం | రూ. 6,50,000/- | రూ. 4,70,999.76 + 08.04.2025 నుండి వడ్డీ |
4. పైన తెలిపిన కారణముల దృష్ట్యా మీ హామీలను దృష్టిలో ఉంచుకొని మీ రుణములపై బ్యాంకుకు రూ. 4,70,999.76 + తేది: 08.04.2025 నుండి వడ్డీ (నోటీసు తేదీ వరకు ఒప్పంద బకాయిలు) మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెర్లపల్లి బ్రాంచ్ వారికి సాలుకు 10.35% చొప్పున వడ్డీతో ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 15 రోజులలోగా తిరిగి చెల్లించి రుణములను విడిపించుకోవలసినదిగా కోరుతూ విఫలమైనచో నోటీసు తేదీ నుండి అసలు మరియు అనుషంగిక ఖర్చులు, మొ॥గు॥ వాటితో కలుపుకొని సదరు మొత్తముపై వడ్డీతో వసూలు చేసుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్ సమక్షమున మీకు వ్యతిరేకముగా సరియైన లీగల్ ప్రొసీడింగ్స్‌తో దాఖలు చేయుటకు ముందుకుసాగెదరు.
తేది: 24.04.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: చెర్లపల్లి — బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చేవెళ్ల, ఏప్రిల్ 29( నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలోని సీఎంఆర్ గార్డెన్ లో ఆదివారం రోజు 2007 2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారు స్కూల్ టైం లో చేసిన చిలిపి పనులు గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందంగా గడిపి ఆనాడు ఆ విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను మహాలింగాపురం సిఎంఆర్ గార్డెన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 'సమానత్వానికి పునాది వేసిన తాత్వికుడు' బసవేశ్వరుడు

**శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా**



**కొడంగల్, ఏప్రిల్ 29 నినాదం (న్యూస్):** భారతీయ చరిత్రలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన మహానుభావుడు "శ్రీ బసవేశ్వరుడు". ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ తృతీయ నాడు ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో బసవ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ రోజు బసవేశ్వరుడి ఆధ్యాత్మిక, సామాజిక మార్పుల గురించి మనం స్మరించుకుంటాం వాటిని కొనసాగించడంలో మన బాధ్యతను గుర్తించుకుంటాం.

**బసవేశ్వరుడి జీవితం:** బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో కర్ణాటక రాష్ట్రం బగవడి గ్రామంలో జన్మించారు. తన చిన్ననాటి నుంచి మానవ సమానత్వం, సామాజిక సంక్షేమం, భక్తి మరియు శ్రమ, గౌరవం గురించి గాఢమైన అర్థం కలిగి, తన జీవితాన్ని ప్రజల సంక్షేమం కోసం అంకితం చేశారు. సమాజంలో కుల, జాతి, మత పక్షపాతం లేకుండా ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉన్నాయని నమ్మిన బసవేశ్వరుడు, "వీరశైవ లింగాయత్" మతాన్ని స్థాపించి, అందులో సమానత్వం, శ్రమ, భక్తి పైన ఆధారపడి, ఒక ధార్మిక పునరుద్ధరణకు అంగీకారం ఇచ్చారు.

**సామాజిక సంస్కరణలు:** బసవేశ్వరుడు సమాజంలోని వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడారు. ఆయన "అనుభవ మంటపం" పేరిట ప్రపంచానికి పార్లమెంట్ వ్యవస్థను పరిచయం చేసి, ప్రప్రథమ వేదికను స్థాపించి, అన్ని వర్గాల ప్రజలు కలిసి చర్చలు జరిపి, ఒకటే పద్ధతిలో జీవించగలుగుతారనే సందేశాన్ని ఇచ్చారు. కుల, మత, లింగ ఆధారంగా వివక్షతను ఖండించారు. ఈ మార్పు సమాజంలో ప్రతిభ, శ్రమ, ఆధ్యాత్మికత వంటి అంశాలను ముఖ్యంగా చర్చించడానికి కారణమైంది.

**వర్ణవ్యవస్థ వ్యతిరేకి, సమాన హక్కుల ప్రతిపాదకుడు:**
బసవేశ్వరుడు వర్ణవ్యవస్థను, కులాల పరిమితులను వ్యతిరేకించి, అందరికి సమానమైన హక్కులు ఉండాలని, "మానవులంతా ఒక్కటే" అని అభ్యర్థించారు.

**డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దృష్టిలో బసవేశ్వరుడు:** డా. బి.ఆర్. అంబేద్కర్ గారు బసవేశ్వరుని ఉద్యమాన్ని కులవ్యవస్థను నిరోధించే, సమానత్వం మరియు మానవహక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తిగా, ఒక గొప్ప సామాజిక సంస్కరణ వాదిగా, సమానత్వం కోసం పోరాడిన "తాత్వికుడు"గా అంబేద్కర్ ప్రశంసించారు. బసవేశ్వరుడు ప్రతి మనిషికి సమాన గౌరవం, హక్కులు ఇవ్వాలని నిరంతరం బోధించారు. ఆయన ఉద్యమం దళిత జనులకు ధైర్యం, గౌరవం మరియు స్వేచ్ఛను అందించడంలో కీలకంగా నిలిచిందని, బసవేశ్వరుడి ని ఒక గొప్ప సమాజ మార్పునాయకుడి గా గౌరవించారు. ఆయన సమానత్వ సిద్ధాంతాలు, బహుజనుల హక్కుల పరిరక్షణకు మార్గదర్శకాలుగా నిలిచాయి. బసవేశ్వరుడు చూపిన దిశను అనుసరించి, అంబేద్కర్ గారు దళితుల ఆకాంక్షలకు ప్రత్యామ్నాయంగా సమాజంలో అందరికి సమానమైన హక్కులు పొందేందుకు ప్రయత్నించారు.

**భక్తి, శ్రమ మరియు సమానత్వం:**
బసవేశ్వరుడు భక్తిని కేవలం ఆధ్యాత్మికతకు పరిమితం చేయలేదు. శ్రమను, ప్రతిభను, సమానత్వాన్ని ఒక అంగీకారంగా తీసుకున్నాడు. "కాయకవే కైలాస" అంటే శ్రమతో నే మోక్షం పొందవచ్చు అని చెప్పాడు. ఆయన విజ్ఞానాన్ని ప్రజల భాషలో చెప్పడం ద్వారా వారికి ఆధ్యాత్మిక దృష్టిని చేరవేశారు. ఆయన వచనలలో ప్రజలకు సమానత్వం, శ్రమ, భక్తి, మానవత్వం వంటి అంశాలు ప్రస్తావించబడి అవి ఆత్మచింతనను పెంచాయి.

**పెళ్లి వ్యవస్థలో మార్పులు:**
బసవేశ్వరుడు పెళ్లి వ్యవస్థలో కూడా మార్పులను సూచించారు. సంప్రదాయ కుల వివక్షాలను త్యజించి, ప్రేమ, సమానత్వం, మానవ హక్కుల ఆధారంగా పెళ్లిని నిర్వహించాలని సూచించారు. పురుషులు, మహిళలు, దళితులు, ఇతర సామాజిక వర్గాలు సమానంగా పెళ్లి చేసుకోవాలి అని ఆయన నమ్మారు. ఈ మార్గదర్శనం ప్రాముఖ్యతను కలిగి ఉండి, నేటికి ఎలాంటి పురాతన సంప్రదాయాలను పాటించకుండా బసవ జయంతి రోజు అనేక "సామాజిక పెళ్లిళ్లు" జరుగుతూనే ఉన్నాయి.

**ప్రస్తుత సమాజంలో ప్రాముఖ్యత:**
నేటి సమాజంలో కూడా బసవేశ్వరుడు సందేశాలు సంబంధితమైనవి. కుల, మత, లింగ వివక్షతలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన సూచించిన మార్గాలు మన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన నమ్మిన సమానత్వం, మానవ హక్కులు, ఆత్మగౌరవం మరియు శ్రమకు గౌరవం ఇచ్చే సిద్ధాంతాలు, సామాజిక సంస్కరణకు ప్రేరణ నిచ్చాయి. ఈ సందర్భంగా సమాజంలో కుల, జాతి, లింగ వివక్షతను తొలగించి సమానంగా జీవించే దిశగా ముందుకు సాగాలి.

**ముగింపు:**
ఈ బసవ జయంతి సందర్భంగా, బసవేశ్వరుడు చూపించిన మార్గాన్ని మనం ఆచరించాలి. ఆయన చూపిన మార్గం కేవలం "భక్తి మార్గం కాదు, అది సమాజానికి మార్పు తీసుకు రాబోయే మార్గం". మానవత్వాన్ని, సమానత్వాన్ని ప్రోత్సహించడమే బసవేశ్వరుడికి మనం ఇచ్చే సన్మాన మార్గం. నేటి సమాజంలో ప్రేమ, సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం, కుల, మత, లింగ వివక్షను తొలగించి బసవేశ్వరుని ఆశయాల సాధన నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని మనవి. 'బసవేశ్వరుని ఆలోచనలు సమ సమాజానికి చిరస్మరణీయ స్ఫూర్తి.'

**వ్యాసకర్త: వెంకట్ కిందిగేరి.**
**విద్య విభాగపు పూర్వ విద్యార్థి,**
**పాలమూరు యూనివర్సిటీ.**
**ఫోన్: 95733 56356**

# ప్రతిష్టాత్మకం.. దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

**ఏప్రిల్ 30.. దాదా సాహెబ్ ఫాల్కే జయంతి**

సమకాలీన సమాజంలో సినిమా ఒక అత్యంత ప్రాముఖ్యత గల అంశం. అనాదిగా ప్రదర్శిత మౌతున్న కళారూపాలు, నాటకాలు, నృత్యాలు, కథాకాల క్షేపాలు, బొమ్మలాటలు, కవితలు వంటి ఎన్నో కళలను ఒకటిగా మేళవించి, ఒకే సమయంలో ప్రేక్షకుల ముందుంచగల అపూర్వ సృష్టి సినిమా. ఇది పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం వల్లనే సాధ్యమయ్యింది. భారత దేశంలో చలన చిత్ర చరిత్రతో దాదా సాహెబ్ కు విడదీయరాని బంధం, అను బంధం ఉన్నాయి. 1904లో మొట్ట మొదటిసారి భారతదేశంలో "విదేశాలనుండి తెచ్చిన (క్రీస్తు జీవితం) అనే చిత్రాన్ని ఒక చేతితో త్రిప్పే ప్రొజెక్టర్‌పై చూపించారు. ఆ సినిమాను మళ్ళీ మళ్ళీ చూసిన దాదాసాహెబ్ ఫాల్కేలో స్వయంగా సినిమా తీయాలనే కోరిక బలపడింది. అనే పుస్తకాన్ని ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశాక, 1912లో ఇంగ్లాండు వెళ్ళి దాదాసాహెబ్ ఒక కెమెరాను ఇతర పరికారాలనూ కొని వాటిని ఉపయోగించడం నేర్చుకొన్నాడు. వాటితో ఆయన 1912లో తీసిన 'రాజా హరిశ్చంద్ర' భారతదేశపు మొదటి చలనచిత్రం. ఇది 1913 మే 17న విడుదల అయ్యింది. భారత దేశంలో చలన చిత్ర రంగం ఆవిష్కారానికి ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. అలా ఒక అంకిత స్వభావుడి అరుదైన కృషి, జిజ్ఞాసల ఫలితంగా భారత దేశంలో సినీ చరిత్ర ప్రారంభం అయింది. సంగీతం, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, మాజిక్, మౌల్డింగ్ వంటి అనేక రంగాలలో ఆరితేరిన ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే భారతీయ చలనచిత్ర పితా మహుడు కాగలిగాడు. దాదా సాహెబ్ ఫాల్కేగా గణుతికెక్కాడు. దాదాసాహెబ్ ఫాల్కే శతజయంతి సందర్భంగా 1969 లో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారతీయ సినిమా రంగంలో గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. భారతీయ చిత్ర వికాసంలో ఎనలేని కృషి చేసి, అద్భుత ప్రతిభా పాటవాలను కనబరిచే అతి కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే లభించే గౌరవం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. ఒక సంవత్సరానికి సంబంధించిన పురస్కారం మరుసటి ఏడాది చివర్లో ఇచ్చే జాతీయ సినిమా అవార్డుల తోపాటు ఇస్తారు.

నటీనటులు, సంగీత దర్శకులు, ఛాయాగ్రాహకులు, నేపథ గాయకులు, పాటల రచయితలు, దర్శకులు, నిర్మాతలు అలా చలన చిత్రాభివృద్ధికై విశిష్టంగా కృషి చేసిన ఎవరైనా ఈ అవార్డుకు అర్హులే. అంతటి విశిష్ట సేవ చేసిన చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే పొందే బిరుదు ఈ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు.

1969లో మొట్టమొదటి సారిగా ప్రకటించిన ఈ పురస్కారాన్ని నటీమణి దేవికా రాణికి అంద చేశారు. ఆ తర్వాత కాలంలో పృథ్వీ రాజ్ కపూర్, ఒరూబీ మేయర్స్, బి.యన్ సర్కార్ లాంటి వాళ్ళకు ఈ అవార్డ్ అందచేశారు. కానీ మొట్టమొదటగా ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారు బియన్ రెడ్డిగా పిలవబడే బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి. తెలుగు వారే కాదు భారతదేశం గర్వించదగ్గ సినిమా లైన "మల్లీశ్వరి", "బంగారు పాప" లాంటి అత్యుత్తమ సినిమాలు రూపొందించిన బి.ఎన్.రెడ్డి సోదరుడైన మరో బి.ఎన్ రెడ్డి కూడా ఈ పురస్కారాన్ని పొందడం విశేషం. బిఎన్ రెడ్డి లతో పాటు ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారిలో పైడి జైరాజ్, ఎల్వీ ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, డి.రామా నాయుడు, కె. విశ్వనాథ్ ఉన్నారు. సత్యజిత్ రే, అదూర్ గోపాల కృష్ణన్, మృణాళ్ సేన్, శ్యాం బెనగల్, తపన్ సిన్హా, శాంతారాం, హృషికేష్ ముఖర్జీ లాంటి దర్శకులు, శివాజీ గణేశన్, దిలీప్ కుమార్, రాజ్ కుమార్ లాంటి నటులు, మన్నాడే, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే లాంటి నేపథ్య గాయకులు ఈ అవార్డు గ్రహీతలుగా ఉన్నారు.






1969లో నటి దేవికా రాణితో ప్రారంభించిబీ 1970లో బి.ఎన్.సర్కార్, నిర్మాతబీ 1971లో పృథ్వీరాజ్ కపూర్, నటుడుబీ1972లో పంకజ్ మల్లిక్, సంగీత దర్శకుడుబీ 1973లో సులోచనబీ1974లో బి.ఎన్.రెడ్డి, దర్శక నిర్మాతబీ1975లో ధీరేన్ గంగూలీ, నటుడుబీ1976లో కానన్ దేవి, నటిబీ1977లో నితిన్ బోస్, దర్శకుడుబీ1978లో ఆర్.సి.బోరల్, స్క్రీన్ ప్లేబీ1979లో సోహ్రాబ్ మోడి, దర్శకనిర్మాతబీ 1980లో పైడి జైరాజ్, దర్శకుడు, నటుడుబీ 1981లో నౌషాద్, సంగీత దర్శకుడుబీ 1982లో ఎల్.వి.ప్రసాద్, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1983లో దుర్గా ఖోటే, నటిబీ 1984లో సత్యజిత్ రే, దర్శకుడుబీ 1985లో వి.శాంతారాం, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1986లో – బి.నాగిరెడ్డి, నిర్మాతబీ1987లో రాజ్ కపూర్, నటుడు, దర్శకుడుబీ1988లో అశోక్ కుమార్, నటుడుబీ1989లో లతా మంగేష్కర్, గాయనిబీ 1990లో – అక్కినేనినాగేశ్వర రావు, నటుడుబీ 1991లో భాల్జీ ఫెండార్కర్, గాయకుడు, సంగీత దర్శకుడుబీ1992లో భూపేన్ హజారికా, గాయకుడు, సంగీత దర్శకుడుబీ 1993లో మజ్రూహ్ సుల్తాన్‌పురి, పాటల రచయితబీ1994లో దిలీప్ కుమార్, నటుడు, గాయకుడుబీ 1995లో రాజ్ కుమార్, నటుడు, గాయకుడుబీ1996లో శివాజీ గణేశన్, నటుడుబీ 1997లో ప్రదీప్, పాటల రచయితబీ1998లో బి.ఆర్.చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ 1999లో హృషీకేష్ ముఖర్జీ, దర్శకుడుబీ 2000 లోఆషా భోంస్లే, గాయనిబీ2001లో యష్ చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ2002లో దేవానంద్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2003లో మృణాల్ సేన్, దర్శకుడుబీ2004లో అదూర్ గోపాలక్రిష్ణన్, దర్శకుడుబీ 2005లో శ్యాం బెనగళ్, దర్శకుడుబీ 2006లో తపన్ సిన్హా, దర్శకుడుబీ 2007లో మన్నా డే, గాయకుడుబీ 2008లో వి.కె.మూర్తి, ఛాయా గ్రాహకుడుబీ 2009లో డి.రామానాయుడు, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 2010లో కైలాసం బాలచందర్, దర్శకుడుబీ 2011లో సౌమిత్ర చటర్జీ, నటుడుబీ 2012లో ప్రాణ్, నటుడుబీ 2013లో గుల్జార్, నటుడుబీ 2014లో శశికపూర్, నటుడుబీ 2015లో మనోజ్ కుమార్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2016లో కె.విశ్వనాథ్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2017లో వినోద్ ఖన్నాబీ2018లో అమితాబ్ బచ్చన్‌బీ 2019లో రజనీకాంత్, 2020లో ఆశా పరేఖ్, 2021లో రజనీకాంత్, 2022లో వహీదా రెహమాన్, 2023లో రేఖ, 2024లో షా రుఖ్ ఖాన్ లకు లభించాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**9440595494**

# అక్షయ ఫలాన్ని ఇచ్చేది తృతీయ

హిందువుల పండుగలలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నది అక్షయ తృతీయ. వైశాఖ శుద్ధ తృతీయ నాడు చేసే దానాలు దేవతల, పితృదేవతల గురించి చేసే పూజలు, అక్షయ ఫలాన్ని ఇస్తాయని, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. తీర్థ స్నానం, తిలలతో పితృ తర్పణం, ఘట దానం, దైవ పూజలు, ఈ దినాన దానం చేయడం అనాదిగా ఆచరణలో ఉంది. నదీస్నానం దానం, తపం, శ్రాద్ధం, హెూమం చేయాలని వ్రత గ్రంథాలలో ఉంది. అక్షయ తృతీయనాడు పెరుగు అన్నం, విసనకర్రలు, గొడుగులు, పాదుకలు, చెప్పులు, ఉద కుంభం, మున్నగు వాటిని దానం చేయాలని చెప్పబడింది. ఎండలు మెండుగా ఉండే వైశాఖ మాసంలో కుండలలో, జాగ్రత్తగా పెట్టిన నీటిని త్రాగితే, దాహ శాంతి కరంగా ఉండగలదని, మతపెద్దల నిర్ణయానుసారం, నీటితో నిండిన పాత్రలను, కుండలను ( ఉదకుంభ) దానం చేయడం ఆచారంగా మారింది. ఈ రోజున, విష్ణుపూజ లక్ష్మీ నారాయణ రూపంలో చేయాలని, పురుషార్థ చింతామణి యందు పేర్కొనబడింది. గౌరీ పూజ గౌరీ వ్రతం పేరున పూజ చేయడం కొన్ని ప్రాంతాలలో, ఆలయాలలో ఆచారంగా ఉంది. ఆహవనీయ, గార్హపత్య, దక్షిణములు అనబడే త్రేతాగ్నులు పూజింపబడిన కాల మగు 196 వేల మానవ సంవత్సరాల క్రితం త్రేతా యుగానికి, ఇది తొలి రోజుగా, యుగాదిగా భావించబడుతున్నది. వైశాఖ శుక్లపక్ష తదియ బలరామ జయంతిగా పంచాంగాలు పేర్కొంటున్నాయి. తాటిచెట్టును కేతనం మీద నిలుపుకొని, తమకు సాధనమైన, నాగలిని ఆయుధంగా కలిగి, తమను హర్ష కులుగా చేసిన, బలరాముని జయంతి దినమైన, అక్షయ తదియ తెలుగునాట కర్షకుల కార్యకలాపాలకు, ముఖ్య కేంద్రంగా మారింది. అందుకే ఈ ప్రాంతం కర్షకులు, తమ పొలాలలో గృహస్తులు తమ పెరళ్ళలో, ఏ రోజున కూర పాదులు కట్టడం కూడా సనాతన ఆచారంగా మారింది. మహాలక్ష్మికి ప్రీతిపాత్రమైన, అక్షయ తృతీయ నాడు బంగారం కొనుగోలు చేసి, దాచి ఉంచితే, సంపద ఇతోధికంగా వృద్ధి కాగలదనే విశ్వాసంతో, అక్షయ తృతీయ రోజున, బంగారం కొనడం సాంప్రదాయంగా ఆచరించ బడుతున్నది. "వైశాఖే మాసి రాజేంద్ర, శుక్ల పక్ష తృతీయ కా: అక్షయాసా తిథి: ప్రోక్తా కృత్తికా రోహిణీ యుతా:

అక్షయ తృతీయ సోమ లేదా బుధవారాల్లో అయితే విశిష్టమని, కృత్తిక రోహిణీ నక్షత్రముతో కూడి ఉన్నది అయితే, పర్వం అతి ప్రశస్తం అని భావన. ఈ పర్వం పూర్వాహ్న వ్యాపిని అనీ, వ్రత రాజము చెపు తున్నది. ఇది ఒక గొప్ప పుణ్య దినంగా భావించ బడుతున్నది. ఈనాడు నదీస్నానం, సకల పాప విమోచన కరమని, ఒక పూట భోజనం చేయాలని భక్తుల విశ్వాసం. లక్ష్మి సహిత నారాయణుని, గౌరీ సహిత త్రిలోచనుని, పూజించడం శ్రేష్ఠం తరంగా చెప్పబడింది. పూజ సమయంలో విసనకర్రలు, లడ్డూలు పంచితే వైకుంఠాన్ని, శివ లోకాన్ని పొందగలరని శాస్త్ర వచనం.



**అక్షయ తృతీయ విశిష్టతలు :**
మన పురాణాలు, పండితులు చెబుతున్న అక్షయ తృతీయ విశిష్టతలు ఎన్నో ఉన్నాయి.
ఈ రోజే మహా విష్ణువు ఆరవ అవతారమైన పరశురాముని జననం. ఈ పవిత్ర దినానే త్రేతాయుగం ప్రారంభమైనదని పండితుల మాట. గంగమ్మ భువిపై ఉద్భవించిన రోజు ఈ రోజే. అక్షయ తృతీయ నాడే వ్యాస మహర్షి "మహా భారతం" పవిత్ర గ్రంధాన్ని రచన పారంభించిన రోజు. ఈ రోజే అమ్మ "అన్నపూర్ణ దేవి" అవతరించిన రోజు.
అక్షయ తృతీయ పవిత్ర దినాన్నే కుబేరుడు శివానుగ్రహాన్ని పొంది మహలక్ష్మి ద్వారా అనంత సంపదను పొంది సంరక్షకుడిగా నియమింప బడ్డాడు. శ్రీకృష్ణుడు ద్రౌపదిని దుశ్చాసన దుశ్చర్య నుండి కాపాడిన దినం. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడైన కుచేలుడు తెచ్చిన అటుకులను ఆరగించి అపార సంపదను అనుగ్రహించిన రోజు. సూర్య భగవానుడు అజ్ఞాత వాసంలో పాండవులకు "అక్షయపాత్ర"ను ఇచ్చినరోజు. ఆదిశంకరుల వారు ఓ పేద వృద్ధ జంట లబ్ది కోసం సృష్టిలో తొలిసారి "కనకధారాస్థవం" స్తుతించిన రోజు. ఈ పవిత్ర దినానే, దివ్య క్షేత్రం "బద్రీనాథ్" ఆలయ ద్వారాలు 4 నెలల దర్శన విరామం తర్వాత, పునః దర్శనార్థమై తెరుచుకో బడతాయి. ఏ ఏటికా ఏడు ఒడిషా పూరి రథయాత్ర సంబరాల కొరకు నిర్మించే రథ నిర్మాణం ప్రారంభించే రోజు. ఈరోజే సింహాచలం దివ్యక్షేత్రంలో సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం మరియు చందనోత్సవం ప్రారంభపు రోజు. బృందావనం లోని బంకే బిహారి ఆలయంలో, శ్రీకృష్ణుని పాదాలను దర్శించుకొనే అవకాశం ఒక్క అక్షయ తృతీయ రోజునే దక్కుతుంది.

**రామ కిష్టయ్య సంగనభట్ల**
**9440595494**

## భారత జలాంతర్గాములు
# అసమాన సేవలు

**ఏప్రిల్ 30.. సింధు ఘోష్ నౌకా దళంలో చేరిన రోజు**



భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం. ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986న నౌకా దళంలో చేరిన రోజు... భారత నౌకా దళంలోని సింధు ఘోష్ 30 ఏప్రిల్ 1986న రిగా, లాట్వియాలో కమాండర్ కె . సి. వర్గీస్ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. డీజిల్‌తో నడిచే ఈ జలాంతర్గామి మొత్తం ఆరు మోటార్లను కలిగి ఉంటుంది. సింధుఘోష్ భారత నావికా దళంలో క్లబ్ %వీ-54జు రూా-చీ%-27 యాంటీషిప్ క్రూయిజ్ క్షిపణులతో 220 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉన్న మొదటి జలాంతర్గామి. జలాంతర్గామి మునిగి పోయినప్పుడు దాదాపు 3,100 టన్నుల స్థానభ్రంశం కలిగి ఉంటుంది. గరిష్టంగా 300 మీటర్లు, గరిష్టంగా 17 నాట్లు (31 కిమీ/గం) వేగంతో డైవింగ్ చేయగలదు. సిబ్బందితో 45 రోజుల పాటు ఒంటరిగా పనిచేయగలదు. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలిగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010-2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు. నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు. నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు - వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...
ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987,
ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992,
ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986,
ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994,
ఐ.ఎన్.ఎస్. సింధువీర్...11 జూన్ 1988,
ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000,
ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974,
ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973,
ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్...17డిసెంబర్1990, ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది. ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక. ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...న్యూక్లియర్ సబ్‌మెరైన్.
న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి న్యూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది. చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి. ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ముల పొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# భారతీయుల ఆయుష్షు పెంచేది ఆయుష్మాన్ భారత్ యోజన

**ఆయుష్మాన్ భారత్ దివస్" సందర్భంగా**

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్ పథకం" ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయ్యింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడు లక్షల భారతీయ అట్టడుగు వర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏ చక్కని పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా "సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్ని రాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి.

**ఆయుష్మాన్ భారత్ పథక పక్షోత్సవాలు/దినోత్సవం:**
అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టుడుకుతున్న వర్గాలకు ఆ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏట 30 ఏప్రిల్ రోజున "ఆయుష్మాన్ భారత్ దివస్/దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు "ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలు/పక్వాడా" జరుపుకోవడం 2019 నుంచి ఆనవాయితీగా మారింది. 2025 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ ఆరోగ్య సురక్ష – అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అభాగ్యులను ఈ పథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కు అని, అది విలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం, పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం, వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్య సిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, నుంచి పూర్తి సహకారం అందించడం కొనసాగడం సంతోషదాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55 కోట్ల లబ్ధిదారులను ఈ పథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5 లక్షల కుటుంబాలు, 40 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ దివస్‌లో భాగంగా గ్రామీణ స్థాయి వరకు వైద్య శిబిరాలు, ఆరోగ్య విద్య సెమినార్లు, పౌర సమాజానికి చేరువలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్య భారతమే సంపన్న భారతం అనే నినాదాన్ని నిజం చేయడానికి దేహదపడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఆసరా కావాలని కోరుకుందాం, రేపటి వైద్య ఆరోగ్య సంరక్షణకు నేడే ఆయుష్మాన్ కార్డులు తీసుకుందాం.

**డా : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

### అమరావతిలో ప్రధాని పర్యటనకు

# 90 శాతం ఏర్పాట్లు పూర్తి


**- మంత్రి నారాయణ**



**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ప్రధాని వెరీదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను రేపటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు.సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్క లాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు" అని నారాయణ తెలిపారు.

# నేడు అక్షయతృతీయ పుణ్యతిథి

**- శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ**




**తిరుమల, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫల వంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.


# తిరుపతి మంగళంలో దారుణం

**- భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం**

**తిరుపతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కృష్ణారెడ్డి పట్టుదలకు హ్యాట్సాఫ్


**- చంద్రబాబు ప్రశంసలు**



**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కానిస్టేబుల్ ఉదయ కృష్ణారెడ్డి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 350 ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ఉదయ కృష్ణారెడ్డి సక్సెస్ స్టోరీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఉదయ కృష్ణారెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. ' కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌గా ఎదిగిన ఉదయ కృష్ణారెడ్డి ప్రయాణం.. ధైర్యం, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తోంది. సాధించాలనే పట్టు-దల ప్రతీ అడ్డంకిని బద్దలు కొడుతుంది. కొత్త చరిత్రను రాస్తుంది. భవిష్యత్తు పట్టు-వదలకుండా పని చేసే వారిదే ' అని పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త

**- సర్వీసును ఏడాది పొడిగించిన ప్రభుత్వం**




**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కాంట్రాక్ట్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో, జిల్లాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలు ఏడాదిపాటు- పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఈ ఏడాది మార్చి 31వ తేదీతో కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలం ముగిసిపోగా.. వారి సేవలను 2026 ఏడాది మార్చి 30వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.. అయితే, ఆర్థిక శాఖ అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే సేవల పొడిగింపు వర్తిస్తుందని ఉత్తర్వులు జారీ చేశారు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్.. ఇక, కొత్తగా కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకానికి ఆర్థిక శాఖ ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది ఆంధప్రదేశ్ ప్రభుత్వం.. కాగా, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలతో పాటు-.. జిల్లాల్లో వందలాది మంద్రి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న విషయం విదితమే..

# చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

- **చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు**
- **జిల్లా పార్టీలో వీరీరే సర్వస్వం..గెలుపు బాధ్యతా వీరీదే**
- **పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం**



**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** జిల్లాల్లో వీరీరే సర్వం.. వీరీరే పార్టీ.. పార్టీయే వీరీరు.. అని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ అన్నారు.అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా వీరీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు వెరీపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్.. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక సూచనలు చేశారు.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రెడ్ బుక రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు.. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది.. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.. అయితే, రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి.. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు.. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ.. ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు.. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంవీరీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్నారు వైఎస్ జగన్.. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ- నిర్మాణం పూర్తిచేయాలి.. దీని తర్వాత పార్టీ పరంగా వీరీకూ, నాకూ పూర్తిగా పని ఉంటు-ంది. అందరం కలిసికట్టు-గా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ వీరీది.. ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం వీరీరు ఎదురు చూడొద్దు.. వీరీకు వీరీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే వీరీరే.. ప్రజలకు అండగా వీరీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీని ద్వారానే వీరీ పనితీరు బయటపడుతోందన్నారు జగన్.. ఇక, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత వీరీదన్నారు జగన్.. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైసీపీయే.. ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైసీపీయేనన్న జగన్.. మే నెలలోపు మండల కమిటీ-లు పూర్తిచేయాలి.. జూన్-జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాల్టీలల్లో డివిజన్ కమిటీ-లు పూర్తిచేయాలి.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీ-లు ఏర్పాటు- కావాలి.. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో వీరీరు ఉన్నారని తెలిపారు.. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి... జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనదని.. వీరీవీరీ జిల్లాల్లో పార్టీ వీరీద వీరీకు పట్టు- ఉండాలన్నారు.. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. జిల్లాల్లో వీరీరే సర్వం.. వీరీరే పార్టీ.. పార్టీయే వీరీరు. జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత వీరీదే.. అదే తలంపుతో పార్టీని నడపాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత వీరీది.. అది వీరీ ప్రధాన బాధ్యత.. దీనికోసం ఏం చేయాలన్నదానిపై వీరీరు గట్టిగా పనిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో వీరీ భాగస్వామ్యం కీలకం అన్నారు.. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత వీరీది. వీరీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత వీరీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి. వీరీరు సమర్థులని భావించి, వీరీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ- నిర్మాణం వీరీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యేం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయటపడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతామని కీలక సూచనలు చేశారు.

# మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా

- **కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం**
- **ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు**
- **మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం**
- **మృతులకు జనసేన పక్షాన సంతాపం**
- **కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్**



**మంగళగిరి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సింఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు- వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు. ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- **జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్**




**విజయవాడ, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్థేశిస్తున్నారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వాయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిభిరాలు, తదితరల అంశాల మొబలైజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు.సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చైతన్య, తదితరులు ఉన్నారు.

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

**- మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ**

**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు- మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.



# అమరావతిలో ప్రధాని పర్యటన

**- ఏర్పాట్లపై పోలీసులతో హోంమంత్రి ఆరా**

**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి మే 2న ప్రధాని నరేంద్ర మోడీ ఆంధప్రదేశ్‌కు రానున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టు-దిట్టమైన భద్రత ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు- చేసినట్లు మంత్రి అనిత చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి విధ్వంస పాలన చేశారు. కానీ సీఎం చంద్రబాబు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. అమరావతి కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరావతి కోసం గతంలో బస్ యాత్ర చేస్తే రాళ్ళ దాడి చేశారు. అమరావతిని మళ్లీ ప్రారంభించడం వెనక ఎంతో ఆవేదన శ్రమ ఉన్నాయి. రైతుల న్యాయ పోరాటం సహా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గార్ల కృషి వల్ల అమరావతి పనులు రీ లాంచ్ అవుతున్నాయి. ఏపీలో ఒక పండగ వాతావరణంలో రాజధాని రీ లాంచ్ కార్యక్రమం జరుగుతోంది' అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

# జైలులో సౌకర్యాలు మృగ్యం

- **కనీస వసతులుకల్పించడం లేదు** • **కోర్టు దృష్టికి తెచ్చిన పిఎస్ఆర్**

**విజయవాడ, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** విజయవాడ జిల్లా జైల్లో తనకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని కోర్టుకి సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. పూజకు పుస్తకాలు, పెట్టుకోవటానికి బొట్టు ఇవ్వటం లేదని జడ్జికి చెప్పారు. తాను విచారణకు సహకరిస్తున్నానని, మరోసారి కస్టడీకి తీసుకున్నా సహకరిస్తా నన్నారు. జైల్లో తాను వెళ్లిన తర్వాత తన కారణంగా వేరే వారికి కూడా సౌకర్యాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జైలుకి వెళ్లిన తొలి రోజున టీవీ ఉందని, వాకింగ్ వెళ్లి వచ్చేసరికి టీవీ లేదని కోర్టుకి పీఎస్ఆర్ తెలిపారు. ఈ సదుపాయాలపై పిటిషన్ వేరేగా దాఖలు చేసుకోవాలని జడ్జి సూచించారు. కస్టడీలో ఇబ్బంది పెట్టరా? అని ప్రశ్నించగా.. లేదని పీఎస్ఆర్ బదులిచ్చారు. పీఎస్ఆర్‌ను కోర్టు నుంచి జైలుకు తరలించారు. ముంబై నటి కాదంబరీ జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను అక్రమంగా నిర్బంధించిన కేసులో అరెస్టయిన పీఎస్ఆర్ ఆంజనేయులు.. ప్రస్తుతం సీఐడీ రిమాండ్‌లో ఉన్నారు. సీఐడీ అధికారులు మూడో రోజు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. ఈరోజు విజయవాడ జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు అనంతరం సీఐడీ ఏఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్‌ను విచారిస్తు న్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు ఆరు గంటల పాటు సీఐడీ అధికారులు ప్రశ్నించారు. 80కి పైగా ప్రశ్నలు అడిగినా సూటిగా సమాధానం చెప్పలేదు.

### రాజ్యసభకు పాకా

# నామినేషన్ దాఖలు

**- చంద్రబాబుతో బీజేపీ నేతల మర్యాదపూర్వకభేటీ**

**అమరావతి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. తదితర ఇతర నేతలు పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాళ్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ-డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ-డీపీ-జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడం.. ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు-పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది..

# వీధిలో చిన్నారిని వదిలేసిన తల్లి

**- పోషించే స్థోమత లేదని లేఖలో వెల్లడి**

**అనంతపురం, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ఏ కష్టం వచ్చిందో ఏమో తెలియదు.. కానీ, ఓ తల్లి తన కన్న బిడ్డని పోషించలేక ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. హృదయ విదాకర ఘటపురంలో వెలుగు చూసింది.. ఆధునిక సమాజంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ- పడుతోందని చెబుతున్నా.. కనీసం కన్నబిడ్డలను కూడా పోషించలేని స్థితిలో ఎంతో మంది ఉన్నారని చెప్పడానికి ఈ ఘటన అద్దం పడుతోందనే చెప్పాలి.. అనంతపురంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అభం శుభం తెలియని రోజుల వ్యవధిలో ఉన్న చిన్నారిని గుర్తు తెలియని మహిళ రాత్రి సమయంలో విజయనగర్ కాలనీలోని ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. చిన్నారి ఏడుపును గమనించిన స్థానికులు బయటకు వచ్చి చూడగా ముద్దులొలికే చిన్నారి నుదుటున బొట్టుతో కనిపించింది. చిన్నారి వద్ద ఓ లేఖ ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. లేఖలో తన బిడ్డను నేను పోషించలేక వదిలి వెళ్లిపోతున్నానని.. పోలీసులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.. శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఒకటో పట్టణ పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# మావోయిస్టుల శాంతి చర్చలు ఫలించేనా?

- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల తీరు నిర్వేదం
- కగార్ ఆపరేషన్‌కు అవధులు లేవు
- కాల్పుల విరమణ ప్రతిపాదన ఎండమావులే!



**మణుగూరు ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** సుదీర్ఘకాలంగా సాయుధ పోరాటాన్ని సాగించిన మావోయిస్టులకు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కర్రి గుట్ట నిర్బంధం, ఆ తర్వాత శాంతి చర్చలు, కాల్పుల విరమణ ప్రకటించడం మావోయిస్టుల గెరిల్లా పోరాటం తుది దశకు చేరుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. వరుస ఎన్కౌంటర్లు లొంగుబాటు నిర్బంధం మధ్య మావోయిస్టు పార్టీ భారీగా నష్టపోయారు. వామ పక్ష తీవ్రవాదంలక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర బలగాలు పోరు మావోయిస్టు పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. దండకారణంలో కొనసాగుతున్న పారా మిలిటరీ కేంద్ర బలగాలు కోబ్రా దళాలు సాగించే ధమనకాండతో మావోయిస్టు పార్టీ పెద్ద ఎత్తులో ఆయుధ సంపత్తిని కోల్పోయింది. దండకారణ్యంలో మావోయిస్టు పార్టీకి ఒక్కప్పుడు సహకరించిన ఆదివాసి గిరిజనులవల్లనే కేంద్ర బలగాలకు భారీ నష్టం జరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితి అక్కడ మారి పోయింది. కేంద్ర బలగాలు, కోబ్రా దళాలు గ్రీన్ హంట్ ఆపరేషన్ , పవర్ ఆపరేషన్ కగార్ ఆపరేషన్‌కు ఆదివాసి గిరిజనులే ముందు ఉండటం మావో యిస్టు పార్టీకి మింగుడు పడటం లేదు. జరిగిన నష్టాన్ని వైఫల్యాలను అంచనా వేసుకునేందుకు కర్రి గుట్టపై మావోయిస్టు అగ్ర నేతలు సమావేశమైనట్లు సమాచారం. నిర్బంధం మధ్య కొనసాగిన సమావేశం నుంచి మావోయిస్టులు శాంతి చర్చలకు కేంద్ర రాష్ట్రా నికి పిలుపునివ్వడం.

రెండు వైపుల నుంచి కాల్పుల విరమణ పాటిద్దాం అని పిలుపునివ్వగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించడంగా మారినట్లు తెలుస్తుంది. 2026 మార్చి నాటికల్లా పూర్తిగా వామపక్ష పార్టీ తీవ్ర వాదాన్ని నిషేధిస్తామని కేంద్ర హోంశాఖ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మటుకు శాంతి చర్చల ప్రతిపాదనలు ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కాగా మావోయిస్టు ప్రతిపాదనను చత్తీస్గఢ్,ఒరిస్సా జార్ఖండ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాంతి చర్చల పట్ల సుముకత వ్యక్తం చేసిన? ఫలితం ఉంటుందా అని అనుమానం కలుగుతుంది. కగార్‌ఆపరేషన్ పట్ల మావోయిస్టులు అంచనాలు తలకిందులు అయినట్లు తెలుస్తుంది. కర్రి గుట్టను కేంద్ర బిందువుగా చేసుకుని రహస్యపు బంకర్లు కూడా ఏర్పాటు చేసుకున్న మావోయిస్టులకు కగార్ ఆపరేషన్ భారీ నష్టాన్ని చేకూర్చింది. కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టులు ఏర్పాటు చేసుకున్నా రహస్యపు గుహల్లో కూడా కేంద్ర బలగాలు చొచ్చుకొని పోవడం రహస్యపు బంకర్లను ధ్వంసం చేయడంతో కేంద్ర కమిటీ అగ్ర నాయకులు సురక్షితంగా సేఫ్ జోన్కు చేరుకున్నట్లు సమాచారం. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మావోయిస్టులకు ఎండమావులు లాగానే మిగిలిపోయాయి. నలుగు దశాబ్దాలు కాలంగా అంచెలంచెలుగా కొనసాగిన సాయుధ పోరాటం ఈ మధ్యకాలంలో జరుగుతున్న వైఫల్యాలు పార్టీ నాయకులు అంచనా వేసేందుకే కర్రి గుట్టపై అగ్ర నేతలు సమావేశం అయినట్లు సమాచారం. సమావేశాన్ని పసిగట్టిన కేంద్ర బలగాలు పారా మిలిటరీ బలగాలు నాలుగు వైపుల నుంచి కర్రి గుట్టని నిర్బంధించారు. ఈ పరిస్థితి మావోయిస్టు పార్టీ అగ్ర నేతలకు ప్రాణ సంకటనగా మారిపో యింది. వారు ఏర్పాటు చేసుకున్న రహస్యపు మార్గాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయినట్లు సమాచారం.

**కేంద్ర బలగాలకు కంచుకోటగా మారిన కగార్ ఆపరేషన్ ?**

కగార్ ఆపరేషన్‌కి ఆద్యం పోసిన కేంద్ర హోం శాఖ ఆదేశాలు చత్తీస్గడ్ దండకారణ్యంలో ఏరువేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో ఇరువు వర్గాల మధ్య జరిగిన సాయుధ పోరులోరక్తం ఏరై పారింది. దీంతో మావోయిస్టు పార్టీ భారీగా నష్టపోయింది. ఒకప్పుడు మావోయిస్టు పార్టీ ఐదు రాష్ట్రాల్లో సమాంతరం పాలన కొనసాగించింది, ఇప్పుడు అట్టడుగు స్థాయిలోకి పడిపోవటం పార్టీ అగ్రనేతులకు మింగుడు పడడం లేదు. దండకారణ్యంలో ఆదివాసులు సహకారం లేకుండా ముందుకు కొనసాగలేమని భావించిన, కేంద్ర బలగాలు మావోయిస్టు పార్టీ ఒకే ప్రతిపాదనపై సాయుధ పోరు సాగిస్తున్నారు. దీంతో ఆదివాసి గిరిజనులు అంతా కేంద్ర బలగాల వైపు మొగ్గు చూపడంతో మావోయిస్టు పార్టీకి భారీ నష్టం జరిగినట్లు పౌర హక్కు సంఘం నేతలు అంచనా వేస్తున్నారు.

**ప్రజా పోరాటాల ద్వారానే రాజ్యాధికారం సాధ్యం**

**తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం వామపక్ష పార్టీలు వెల్లడి.**

ప్రజాస్వామ్య దేశంలో సమాజంలో పాలకుల దురాగతాలు భూస్వామి వ్యవస్థలో మార్పులు మానవ హక్కుల ఉల్లంఘన రాజ్య హింసను నిరోధించేది ప్రజా పోరాటాలేనని వామపక్ష పార్టీలు చెందిన నేత లు అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. వామపక్ష తీవ్ర వాద పార్టీలు తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించాలని భావించడం అనేది అసాధ్యమని వారు పేర్కొన్నారు. రాజ్యంలో ఏర్పాటు వాదం రాజ్యాంగ విధులు దుర్విని యోగం పాలకుల దురాగతాలు స్త్రీలపై జరుగుతున్న ఘోరాలను నిరోధించాలంటే ప్రజా పోరాటలే సాధ్యమని వామపక్ష పార్టీలు వెల్లడిస్తున్నాయి.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ఖమ్మం, ఏప్రిల్ 29( నినాదం న్యూస్ ):** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐని అభినందించిన డైరెక్టర్ కమలాసన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, అదనపు కమిషనర్ ఖురేష్ నిజామాబాద్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ స్వప్నను అభినందించారు. నిషేధిత గంజా మాదకద్రవ్యాలను గుర్తించి పట్టుబడిన కేసులో మొత్తం 30 కిలోల డ్రై గంజా,ఒక కారు,రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని,ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ నిజామాబాద్ ఎన్‌ఫోర్స్ మెంట్ బృందానికి రూ. 15,000 నగదు బహుమతిని అందజేసి భవిష్యత్‌లో మరిన్ని కేసులను గుర్తించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకుమార్, సిబ్బంది హమీద్, అవినాష్, విష్ణు, సుకన్య, శ్యామ్ సుందర్, సాయి కుమార్ లు నగదు బహుమతిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి,ఎస్టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న మాజీ సీఎం కేసీఆర్

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేయాలని చూస్తున్నాడని మడిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు.మంగళవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితునికి మూడెకరాల భూమి దళితున్ని ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 5000 రూపాయలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుపైన దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినారనీ తెలిపారు. మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడుగుతే సంకెళ్లు వేచి జైలుకు పంపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు దళిత గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి నానా ఇబ్బందులు పెట్టిన చరిత్ర వారిదనీ అన్నారు. తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకంతో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం రైతు సోదరులు పండించిన సన్నా వడ్లకు క్వింటాలకు రూ 500 బోనస్ షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగ సోదరులు 30 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సుదీర్ఘ పోరాటం న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టులో తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణపై అధ్యయనం చేయడానికి కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త పర్యటన చేసిన తర్వాత కమిటీ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి మంత్రులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి దామోదర రాజ నర్సింహ పొన్నం ప్రభాకర్ ధనసరి సీతక్క నేతృత్వంలో రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ మాల ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాల తో పాటు బీసీ కుల గణన ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఇచ్చిన ఆధారంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి బీసీ కులాలకు రిజర్వేషన్ ఫలాలను అందజేసిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు.వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి

**అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. గంగాస్థాన్ ఫేజ్-1లో కొనసాగుతున్న పనులతోపాటు మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ను ప్రజారోగ్య శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇందూర్ కార్పొరేషన్ కు అమృత్ -2 కింద భూగర్భ జలాల అభివృద్ధి, వాటర్ వర్క్స్ పనుల కోసం సుమారు రూ.400 కోట్లు విడుదలయ్యాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల్లో భాగంగా 150మ్యాన్ హోళ్లు పునర్నిర్మాణం తోపాటు 45 కొత్తగా నిర్మించినట్లు తెలిపారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలని,పనులను నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులు,కాంట్రాక్టర్ కు సూచించారు. ఎమ్మెల్యే వెంట డీఈ నగేశ్ రెడ్డి,సాయి చంద్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ కంఠేశ్వర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు,నాయకులు సాయి ప్రవీణ్, మఠం పవన్, ఆనంద్,నాయకులు,తదితరులున్నారు.

## గేదెను ఢీ కొట్టిన బైక్.. స్పాట్లోనే మృతి

**- రహదారులకు అడ్డంగా సంచరిస్తున్న గేదెలు**

**- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు...?**

**కోదాడ( అనంతగిరి) ,ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** గేదెను బైక్ ఢీ కొట్టడంతో ఒకరు మృతిచెందిన సంఘటన అనంతగిరి పోలీస్ స్టేషన్ పరి ధిలోని అల్వాలపురం బైపాస్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కట్టు కాసారం గ్రామానికి చెందిన బోయపాటి వీరబాబు(50) కోదాడ పట్టణంలో నివాసం ఉంటున్నాడు. కట్టు కాసారం గ్రామంలో పోస్టల్ డిపార్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన డిపార్మెంట్ మీటింగ్లో హాజరై తిరిగి కోదాడ పట్టణంలోని తన ఇంటికి వస్తున్న క్రమంలో దేగ బాబు ఫంక్షన్ హాల్ సమీపంలో గేదె ఒక్కసారిగా రోడ్డుకు అడ్డంగా రావడంతో బైక్ గేదెను ఢీకొట్టింది. తీవ్రమైన గాయాలతో వీరబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణంలో రహదారికి అడ్డంగా రాత్రి సమయంలో గేదెలు సంచరిస్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాల సంభవిస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## నీట్ పరీక్ష కేంద్రాల పరిశీలన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** దేశ వ్యాప్తంగా మే నెల 4 వతేదీన నీట్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల-కళాశాల లో జరుగనున్న నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఐఏఎస్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ మంగళవారం పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో వసతులను మరియు సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా అధికారులు, సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ డి వి శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులందరూ నిర్ణీత సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రం వద్ద ఉండాలని, పరీక్ష కేంద్రంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు పొందిన అధికారి నుండి ఐడి కార్డ్ కలిగి ఉండాలని లేనియెడల వారిని ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరగదని తెలియజేశారు.

ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్ష జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్‌లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలిపారు.

నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రానికి చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డయల్ 100కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియ జేశారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**డిఆర్‌ఓకు వినతిపత్రం ఇచ్చిన బీసీ సంఘం నాయకులు**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్తే జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున డిఆర్ఓ వెంకటేశ్వర్లు కి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను వేధించరాదని, ఫీజులు కట్టాలని ఒత్తిడి తీసుకురావద్దని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 80 కోట్ల పైచిలుకు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థులను పై చదువులకు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఒకవైపు ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తు పేద విద్యార్థులు చదువుకుంటున్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కీములను ఎత్తివేసే కుట్ర చేస్తున్నట్లు కనబడుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యకు అధిక నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్నటువంటి మొత్తం బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అను మాస నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్, నల్లగొనీ శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలి

**నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**




**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం రోజున కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పిటిషన్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ, సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎస్హెచ్ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్‌ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియ జేయాలని చెప్పారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలుచేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఏసీపీలు వెంకటస్వామి టౌన్, హుజురాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, యాదగిరి స్వామి ట్రాఫిక్, శ్రీనివాస్ ఎస్బి, మాధవి ఫంక్షనల్ వర్టికల్స్, వేణుగోపాల్ సీటీసీ, కాశయ్య సీసీఎస్ లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీకొని ఒకరు మృతి



**ఆళ్లపల్లి ఏప్రిల్ 29 నినాదం న్యూస్ :** ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రామంజిగూడెం గ్రామానికి చెందిన వానపాకుల సాంబయ్య హైదరాబాదులో పని నిమిత్తం నివాసం ఉంటున్నారు. భద్రాచలం ప్రక్కన వేలూరుపాడు అత్త గారి ఇంటి వద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామం వెళుతున్న సమయంలో జూలూరుపాడు మండలం వినోబానగర్ గ్రామం వద్ద మంగళవారం ఉదయం రెండు కార్లు ఢీకొని త్రీవ గాయాలు పాలవడంతో స్థానికులు గమనించి 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో గాయపడిన వ్యక్తురాలు భార్య శ్రీలత పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై సోమేశ్వర్ పోస్టుమార్టం నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది
- రాష్ట్ర మంత్రి సీతక్క



**ములుగు (ప్రతినిధి, (నినాదం):** అకాల వర్షం, వడగండ్లతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి వివరాలు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని అన్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలాల వారీగా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు.

## విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలి

- ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి ఏప్రిల్ 29, (నినాదం న్యూస్):** పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టేకుమట్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ మంగళ వారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగిళి అమరేందర్ రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో పూలమాలవేసి, శాలువాతో సత్కరించి గృహ కరణలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని ఉండే పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పర్మిషన్ల పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి

- అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి



**డోర్నకల్/మరిపెడ, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** ఇటుక బట్టి వ్యాపారులు పర్మిషన్ ల పేరుతో నయా దందాకు తెర లేపుతున్నారు..కేవలం 25 వేల రూపాయలకు మట్టి పర్మిషన్ తీసుకుని 3 లక్షల రూపాయల విలువ చేసే మోదులకుంట, మల్లయ్య కుంట నుండి మట్టిని నిర్మానుష్య ప్రదేశంలో నిల్వ చేసుకున్నారు.అదే విధంగా మరో ఇటుక బట్టిదారుడు అదే దారిలో వెళ్లడానికి పరిమిషన్ తీసుకుని మట్టిని తరలించడానికి సిద్ధంగా ఉన్నారనే సమాచారం తెలుస్తుంది.ఇటుకలు తయారు చేసుకోవడానికి ఐదు సంవత్సరాలకు సరిపోను రేగాడి మట్టి ని నిల్వ చేసుకుంటున్నారు..ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ డి ఈ,ఈ ఈ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..అటు ప్రభుత్వ ఆదాయానికి,మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల ఆదాయానికి గండి కొడుతున్నారు..

## ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

- తుడుందెబ్బ మండల అధ్యక్షులు ముత్యాలరావు



**మంగపేట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, రాజ్యాంగ బద్ధమైన ఆదివాసీ హక్కులను కాపాడాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) మంగపేట మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో డబ్బుల ముత్యాలరావు మాట్లాడుతూ ఆదివాసీల హననాన్ని తక్షణమే ఆపేయాలని ప్రభుత్వాలను కోరారు. విలువైన ఖనిజ వనరులను దేశ, విదేశీ వాణిజ్య సామ్రాజ్యవాదులు, కార్పోరేట్లతో ఒప్పందాలు చేసుకొని, వారికి అప్పజెప్పేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే ఆదివాసీలు, వారికి అండగా ఉన్న మావోయిస్టులను అంతం చేసే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. ఇరు వర్గాలు కాల్పుల విరమణ పాటించి, శాంతి చర్చల వైపు ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాలరాస్తూ, పెసా,1/70 చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల రాజ్యాంగ హక్కులను కాపాడాలని కోరారు. ఆదివాసీల సంక్షేమం దృష్ట్యా ఇరుపక్షాలు శాంతిని పాటించాలని కోరారు.

## ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి

- జమ్మూకాశ్మీర్ ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



**కోడంగల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని,ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని సిపిఐ నాయకులు సురేష్, టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు లు అన్నారు. మంగళవారం కోడంగల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నమని, దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు మనోధార్యాన్ని కల్పించాలని అన్నారు. ఉగ్ర దాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించ లేదన్నారు, ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించి, ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను,ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవుఅని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని వారి సంస్థను మట్టుబెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ముమ్మందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని అన్నారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న నందిగామ సాయిలు. షాకీర్. ఆశ్వక్. మాసాని వెంకటయ్య.హకీం.బాబ్యా నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

- పనుల్లో వేగం పెంచండి
- కలెక్టర్ రాహుల్‌శర్మ






**మహదేవపూర్ ఏప్రిల్ 29,( నినాదం న్యూస్ ):** వచ్చేనెల 15 నుండి కాళేశ్వరం క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. మంగళవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఈవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సమయం ఎక్కువగా లేదని అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, వీఐపీ ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్ట్, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని స్థానిక తహసీల్దారును ఆదేశించారు. విఐపి గాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలని జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కరాల కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని ప్రత్యేక గాట్లు తాత్కాలిక వసతి కేంద్రాలు ఆరోగ్య శిబిరాలు తాగునీటి ఏర్పాట్లు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని రెవెన్యూ పోలీస్ దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుత్ కరణ చేయాలని తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ పార్కింగ్ ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీటి సరఫరా చేయాలని భక్తులు నదిలోకి వెళ్లేందుకు అణువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని వివరించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్,విద్యుత్ శాఖ ఎస్సీ మల్సూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనకదుర్గ ప్రసాద్, డిపిఓ నారాయణరావు, పరిశ్రమ శాఖ జిఎం సిద్ధార్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్,ఇరిగేషన్ పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, నలిని, ఎక్సైజ్ఈ ఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూరేడుపల్లిలో అభివృద్ధి వెలుగులు

- పరుగులు పెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు
- మంత్రి సీతక్క కృషితో తీరనున్న పేదల సొంతింటి కల
- పైలెట్ గ్రామంలో ముమ్మరంగా నిర్మాణాలు
- మొదటి దఫాలో 67 గృహాలు



**మంగపేట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** మండలంలోని మారుమూల గ్రామమైన పూరేడుపల్లిలో పేద ల సొంతింటి కల నెరవేరనుంది. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి. మంత్రి సీతక్క కృషితో మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపికైన పూరేడుపల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదల వెతలు ఇందిరమ్మ ఇండ్లతో తీరనున్నాయి. దీంతో అర్హులైన లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

**మొదటి దఫాలో 67 గృహాలు..**

ఆరు గ్యారెంటీల పథకాల అమలులో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపికైన పూరేడుపల్లి గ్రామానికి మొదటి దఫాలో 67 ఇండ్లు మంజూరు అయ్యాయి. ప్రజా పాలన, గ్రామ సభల ద్వారా అందిన దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులు మొదలు పెట్టారు. అందులో వంద శాతం బేస్మెంట్ పూర్తి చేసిన 25 మంది లబ్దిదారుల అకౌంట్లోకి తొలివిడతగా లక్ష రూపాయలు చొప్పున జమ చేశారు.

**సంతోషంగా ఉంది**

**- పాయం అనిత - ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలు**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండలంలో పైలెట్ గ్రామంగా మా పూరేడుపల్లి గ్రామం ఎంపికకావడం సంతోషంగా ఉంది. మా గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి, మొదటి దఫా 67 ఇండ్లు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, జిల్లా కలెక్టర్ కు, ఇతర అధికారులకు మా గ్రామస్తులు రుణపడి ఉంటాం. ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనల మేరకు మంగపేట ఎంపీడీఓ, ఎంపీఓ, పూరేడుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు తగిన సలహాలు ఇస్తున్నారు. అధికారుల ఆదేశాలు, సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

## మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలి





- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రేపటి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిపాడ్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడే రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయాలకు శంఖుస్థాపన చేయనున్నారు. కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునీకరించిన బి.సి. బాలుర కళాశాల వసతి గృహం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన ఆదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, హౌసింగ్ పిడి పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అద్దె భవనంలోనే తహసీల్ కార్యాలయం

- కొరవడిన కనీస సౌకర్యాలు
- 9 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న సిబ్బంది



**అల్వాల్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** అల్వాల్ మండల కార్యాలయాన్ని ప్రారంభించి 9 ఏళ్లు పూర్తవుతుంది. అయినా నేటికి సమస్యలు తొలగడం లేదు. ప్రజలకు మెరుగైన సేవలు సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 2016 లో అక్టోబర్ 11న కొత్త జిల్లాలను మండలాలను ప్రారంభించింది. మేడ్చల్ జిల్లా పరిధిలోని అల్వాల్ ప్రాంతాన్ని మండలంగా గుర్తించి కార్యాలయాన్ని ప్రారంభించింది. శాశ్వత భవనం లేకపోవడంతో పౌరులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. చెరువులు నాళాలు స్మశానకబ్జాలు పెరిగిపోయాయి. ప్రభుత్వ స్థలాలు యుఎల్‌సి స్థలాలు కట్టడాలు పెరిగిపోయాయి. ఎమ్మార్వో కార్యాలయం ఏర్పాటుచేసిన భవనంలో సదుపాయాలు కొరబడి సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. 8 ఏళ్ల అవుతున్న ప్రజా ప్రతనిధులు కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. సిబ్బంది పనితీరును తెలుసుకుని సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవు. శాశ్వత భవనం ఎప్పుడో కార్యాలయాన్ని ముందుగా ఓల్డ్ ఆల్వాల్ లోని పెట్రోల్ బంక్ సమీపంలో ప్రారంభించారు. నెలకు రూపాయలు 35 వెళ్ళు. అద్దెకు ఒప్పందం చేసుకున్నారు. మూడేళ్ల తర్వాత ఖాళీ చేయించడంతో అంబేద్కర్ నగర్ మార్గంలోని వి బి ఆర్ గార్డెన్ కొద్ది దూరంలో సూర్య నగర్ రోడ్ లో ప్రస్తుతం ఈ భవనానికి నెలకు 33, వెళ్ళు అద్దె చెల్లిస్తున్నారు. ఇరుకైన గదులు కారణంగా అటు సిబ్బంది ఇటు పౌరులు సత్కార్యాలకు గురి అవుతున్నారు సిబ్బంది తగిన సామాగ్రి కూడా లేదు కార్యాలయం కి వివిధ పనుల మీద వచ్చిన ప్రజలకు పౌరులకు తాగేందుకు నీటి సదుపాయం లేదు. కార్యాలానికి వివిధ పనుల మీద వచ్చిన ప్రజలకు పౌరులకు కూర్చోవడానికి తగిన వసతులు లేవు. పార్కింగ్ సదుపాయం లేదు. ప్రభుత్వము సకాలంలో అద్దె చెల్లించకపోవడంతో భవన యజమాని తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయి.

**ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు..**

జిల్లాల పునర్ విభజన ముందు రంగారెడ్డి జిల్లా మల్కాజ్గిరి మండలం అల్వాల్ పట్టణ విస్తరించి ఉంది. మేడ్చల్ జిల్లా అవతరించిన తర్వాత మల్కాజ్గిరి నుండి అల్వాల్ మండలం గా విడదీసి నూతన మండలం ప్రకటించారు. పాత మున్సిపల్ లోని యాప్రాల్ కౌకూర్ మచ్చ బొల్లారం తుర్కపల్లి బొల్లారం అల్వాల్ కానాజిగూడ ప్రాంతాలను అల్వాల్ మండలంలో చేర్చారు. పరిధి తగ్గినందున అల్వాల్ మండలంలో ఉంటూ ప్రజల పౌరులకు అల్వాల్ మండలం ద్వారా అధికారులు అందుబాటులో ఉంటూ పౌరుల ఇబ్బందులను తొలగిస్తున్నారు.

## ఉద్యమ ఆకాంక్షల సాధనే లక్ష్యం

- టీజేఏస్ జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ షాష



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనే తమ ముందున్న తక్షణ కర్తవ్యమని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ షాష అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీజేఎస్ కార్యాలయంలో తెలంగాణ జన సమితి 7వ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుత విజయాలను సాధించిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడానికి అహర్నిశలు కృషిచేసిందని అన్నారు. నిరుద్యోగ, రైతాంగ, ఆర్టీసీ, ఆదివాసుల సమస్యలపై పోరాడుతూనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం శ్రమించిందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలను టీజేఎస్ చైతన్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఉద్యమ ఆకాంక్షల సాధనకు కృషి చేసిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఎండి.షఫీ, మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య, నాయకులు శాంతారాం నాయక్, కే.వినోద్ కుమార్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## మాకుల క్షేత్రంలో గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడాలి

- లైవ్ రాష్ట్ర సమన్వయకర్త గుగులోత్ రమేష్‌నాయక్



**డోర్నకల్/మరిపెడ, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** లెక్కలు అడిగినందుకు స్థానికులను ఉసిగొలిపి గొడవకు నాంది పలికిన వారి పై చర్యలు తీసుకోవాలి లైవ్ రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ అన్నారు..మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల తండా లో ఉన్న మ్యారామ యాడీ గుడి దగ్గర లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది..అట్టి కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ హాజరు అయ్యి మాట్లాడడం జరిగింది.26 ఏప్రిల్ 2025 న జరిగిన లంబాడీల మాకుల ఆత్మ గౌరవ సదస్సు గురించి తప్పుడు సమాచారం ఇస్తూ ఆ రోజు ముఖ్య అతిథిగా వచ్చిన మేధావి ప్రొఫెసర్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ అలాగే విశిష్ట అతిథి గా వచ్చిన కాస్నా నాయక్ లను,అలాగే జాతి ప్రజలను కించ పరుస్తూ, భవసంగ్ మహారాజ్,మ్యారామ యాడీ లను కించ పరుస్తూ మీడియా సమావేశం పెట్టి,పార్టీ నాయకుల తో కూర్చొని కించపరిచి మాట్లాడిన ఆలయ అధికారులు,పూజారుల పైన చర్య తీసుకోవాలని జాదవ్ రమేష్ నాయక్ డిమాండ్ చేయడం జరిగింది..అలాగే చరిత్రను వక్రీకరించి కాకతీయుల నాటి గుడి అని చెప్పడం హాస్యాస్పదం అని చెప్పడం జరిగింది, కాకతీయుల కాలం క్రీ శ 750 నుండి 1325 వరకు అని గుర్తించుకోవాలని కోరారు.అలాగే కాకతీయులు శైవ భక్తులు అని ,వారు శైవ మత వ్యాప్తి కోసం గుడులు కట్టారు అని తెలియ చేసారు.అలాగే ఇక్కడ ఉన్న మాకుల క్షేత్రం వైష్ణవ క్షేత్రం అని తెలియచేసారు.ఇక్కడ భవసంగ్ మహారాజ్ బాలాజీ భక్తుడు అని తెలియ చేసారు.భవసంగ్ మహారాజ్ కోసం అలాగే మ్యారామ యాడీ కోసం మాత్రమే లంబాడీలు వస్తారు అని తెలియజేశారు.కానీ ఇక్కడ భవసంగ్ మహారాజ్ లేదు మ్యారామా యాడీ లేదు అని కించపరిచి మాట్లాడిన ఆలయ పూజారి పై,అలాగే చరిత్రను వక్రీకరించి న వారి పై చర్యలు తీసుకోవాలన్నారు..హుండీ లెక్కలలో వచ్చిన ఆభరణాల గురించి ఎలాంటి సమాచారం లేనందున అది అడగని ప్రయత్నం చేసినందుకు దాడి కి ఉసికోల్పిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్య క్రమం లో జిల్లా గిరిజన మోర్చ నాయకులు భూక్యా సుధాకర్ నాయక్,లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర యువజన నాయకులు భూక్యా గోపి నాయక్,పూజారుల సంఘం జిల్లా నాయకులు రాజు సాథ్,సేవాలాల్ మహారాజ్ పూజారి ఠాగూర్ సాద్, బుడియా బాపు పూజారి సీతారాం నాయక్,అర్జున్ స్వామి లు, యువజన నాయకులు సుమన్ నాయక్,బానోత్ ఉజ్వల్ నాయక్ తదితరులు పాల్గొనారు.

## గుంత తవ్వుతుండగా బయటపడ్డ పురాతన శాసనాలు...



**కోదాడ,ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** కోదాడలోని పాత కబరస్థాన్లో పురాతన శాసనాలు బయటపడ్డ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఓ వ్యక్తి భూస్థాపత కార్యక్రమం కోసం గుంత తవ్వుతుండగా పురాతన రాగి పలకలు బయటపడ్డయి ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కబరస్తాన్ లో చోటుచేసుకుంది కోదాడ డీఎస్పీ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్థానికంగా ఉన్న కబరస్తాన్ లో గుంత తవ్వుతుండగా పలు రకాల భాషలలో ఉన్న రాగి పలకలు లభ్యమయ్యాయని వక్ఫ్ బోర్డ్ సభ్యులు సమాచారం ఇవ్వడంతో వాటిని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ వాజిద్ అలీ ,పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ఆర్ఐ రాజేష్, పోలీస్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

### మండల వ్యవసాయ అధికారి అందే సతీష్



**కోదాడ (అనంతగిరి),ఏప్రిల్ 29 నినాదం న్యూస్:** రైతులకు మద్దతు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అనంతగిరి మండల వ్యవసాయ అధికారి అందే సతీష్ అన్నారు. మండల కేంద్రంలోనీ ఇందిరా క్రాంతి పథకం ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా పిఎసిఎస్ ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సన్న రకం దొడ్డు రకం వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకానికి 500 బోనస్ కల్పిస్తుందని తెలిపారు. రైతులు తేమశాతం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సెంటర్ వద్దకు తీసుకురావాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఏపీఎం లక్ష్మి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): గత 15 రోజులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేశ్ యాదవ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దుండిగల్ సమీపంలో గల అరుంధతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వెంకటేశ్ యాదవ్ ఆరోగ్యం కోసం వైద్యులతో చర్చించారు. మంగళవారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆసుపత్రికి వచ్చి వెంకటేశ్ యాదవ్ ఆరోగ్యం ఎలా ఉందని అడిగి ఏం అధైర్యపడొద్దని ఆ కుటుంబానికి మనో ధైర్యం నింపాడు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వెంకటేశ్ యాదవ్ పరామర్శించడంతో బాధితుడు వెంకటేశ్ యాదవ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చండీయాగం



అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ 27వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా చండీయాగము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఇంచార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, సంజు కుమార్, కిట్టు, వీరికి పురోహితులువేదమంత్రాలతో ఆశీర్వదించారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): స్టాండింగ్ కమిటీ మెంబర్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ బి.యన్.రెడ్డి నగర్ కాలనీలో పర్యటించి బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ వల్ల వివిధ కాలనీలు వరద ముప్పుకు గురికావని తెలిపారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, కనకరాజు గౌడ్, రామచంద్రయ్య, వాసుదేవారెడ్డి, రంగారెడ్డి, వీరన్న ,నాగేష్, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మణ్ చారి, తిరుపతయ్య, ఏఎంసీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్‌కు సన్మానం






మహేశ్వరం, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ జోన్ హైదరాబాద్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్, అడిషనల్ డిసిపి వి. రఘు కు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, మెమొంటో అందజేస్తూ, శాలువతో ఘనంగా సన్మానించారు. మంగళవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ ప్రధాన రహదారి యం. ఎన్. ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. రంజాన్, వినాయక చవితి, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా సామరస్యంగా వేడుకలు జరిగాయి. ప్రతి అకేషన్ విజయవంతం కావడంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కన్వీనర్ చీఫ్ పాటర్న్ ఆల్ జోన్స్ డాక్టర్ హాఫిజ్ ముజాఫర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్, ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా గజవుద్దీన్, జనరల్ సెక్రెటరీ సౌత్ ఈస్ట్ జోన్ సయ్యద్ అజీజ్ అహ్మద్ ఖాద్రి, సౌత్ ఈస్ట్ జోన్ ఇన్ చార్జి ఎస్. నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సౌత్ ఈస్ట్ జోన్ మహమ్మద్ రిజ్వాన్, పీస్ కమిటీ సభ్యులతో సన్మానం, మెమొంటో, అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ మాట్లాడుతూ, పీస్ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యువత సమాజ సేవల కోసం రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే సేవా కార్యక్రమంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. దుర్గ మాత, రంజాన్, వినాయక చవితి, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత సామరస్యంగా జరిగాయని, హైదరాబాద్ పీస్ కమిటీ సభ్యులందరూ, అధికారులు, పోలీసులతో పాటు సహకరించారన్నారు. శాంతి భద్రత పరిరక్షణ పోలీసులకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. రాబోయే రోజులలో పీస్ కమిటీ సభ్యులతో ప్రతి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కమిటీ సభ్యులు చకచక్యంగా సహకరించాలని కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే పోలీస్ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ఏసిపి మహమ్మద్ గౌస్, మలక్ పేట్ ఏసిపి శ్యాంసుందర్, చంద్రయన్న గుట్ట ఏసిపి మనోజ్ కుమార్, సిఐలు, డిఐలు, ఎస్సై లు పోలీసులు, ఎం.కె నాసిరుద్దీన్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పీస్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ ఆజాం, రషీద్ భాయ్, యన్. నరసింహ చారి, దినేష్ జస్వాల్, రషీద్, సయ్యద్ మాల్తాని, బి. డేవిడ్, షేక్ మహమూద్, జర్నలిస్ట్ సింగ్ అభిమానులు పోలీస్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గుంతలో పడి యువకుడు మృతి

- రీల్స్ కోసం సరదాగా వచ్చి ప్రాణాలు తీసుకుంటున్న యువత
- మూడు రోజుల్లోనే పుట్టినరోజు వేడుకలు.. అంతలోనే పుట్టెడుశోకం



జవహర్‌నగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): మూడు రోజుల్లోనే పుట్టినరోజు వేడుకలు ఉన్నాయని రీల్స్ చేసుకొని పుట్టినరోజును ఘనంగా నిర్వహించుకుందామని కలలు కన్న ఓ యువకుడి సంతోషం క్వారీ గుంత రూపంలో మృత్యువును కబలించింది. ఈ విషాద ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మల్కారంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భరత్ నగర్ లో గోపరి వాడ రమేష్ భార్య వాణి ఇద్దరు కుమారులు కుమార్తెతో కలిసి నిరసిస్తున్నారు. చిన్న కుమారుడు తరుణ్ (17) ఇటీవల ఇంటర్ పూర్తి చేశాడు. తరుణ్ పుట్టినరోజు వేడుకలు మూడు రోజుల్లోనే ఉండడంతో ఫోటోషూట్ కోసం గూగుల్ లో వెతకారు. జవహర్ నగర్ మల్కారంలో గుట్టల పక్కనే క్వారీ గుంట కనిపించడంతో ఐదుగురు స్నేహితులు కలిసి సోమవారం సాయంత్రం అక్కడికి చేరుకున్నారు. గుట్టపై కొందరు మిత్రులు ఫోటోలు దిగుతుండగా తరుణ్ మరో స్నేహితుడు కలిసి క్వారీ గుంతలో దిగడానికి ప్రయత్నించారు. ఈతరాక మునిగిపోయాడు. తరుణ్ని బయటకు తీసేందుకు స్నేహితులు ప్రయత్నం చేసినా ఫలితం లేదు. వెంటనే కుటుంబ సభ్యులకు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సోమవారం రాత్రి కావడంతో మృత దేహాన్ని బయటకు తీయడానికి సాధ్యం కాలేదు. మంగళవారం ఉదయం డిఆర్ఎఫ్ బృందాలు జవహర్ నగర్ పోలీసుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దావాఖానాకు తరలించారు. ఈ విషయమై పోలీసులను వివరణ అడగగా కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళ కోసం అర్హులను గుర్తించండి

- హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ వి.పి గౌతమ్



రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నినాదం) : ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన ఇల్లు లేని పేదవారిని గుర్తించాలని హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ విపి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా తుక్కుగూడ మునిసిపాలిటిలో మంగళవారం 8వ వార్డ్ మంఖాల్, 10 వ వార్డు తుక్కుగూడ, మహేశ్వరం మండలంలోని సిరిగిరి పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల యొక్క ఎంపిక జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇంత వరకు సేకరించిన లబ్ధిదారుల వివరాలు ఇంటిఇంటికి తిరిగి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్పెషల్ సెక్రెటరీ గౌతమ్ లబ్దిదారులతో మాట్లాడారు. ఇట్టి పరిశీలనలో లబ్దిదారుల యొక్క కుటుంబ ప్రస్తుత నివాస స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులు, లబ్దిదారుల ఎంపిక వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ సెక్రెటరీ మాట్లాడుతూ నిజమైన లబ్దిదారులని ఇంటి దగ్గరే అధికారులు వచ్చి వాళ్ళ వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సర్వే చేసి ప్రభుత్వానికి, జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ధరావత్ చంప్లా నాయక్, తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి, మహేశ్వరం తహసిల్దార్ సైదులు, ఎంపీడీఓ శైలజా రెడ్డి, వెరిఫికేషన్ అధికారి రాంప్రసాద్, మునిసిపల్, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ దోహదం





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): ఇటీవల సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచెస్ పోటీలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో మెడల్స్ సాధించిన క్రీడాకారులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను మెడల్స్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మ రక్షణకు మాత్రమే యుద్ధకళలను ప్రదర్శించినట్లయితే విద్య సంపూర్ణంగా పూర్తి చేయగలమని, అదేవిధంగా గురువుల పట్ల కూడా అంతే వినయంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి మహిళ చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుడోకాయ్ వ్యవస్థాపకుడు కామేశ్వరరావు కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్ రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ కుమార్, చాలా హరీ రామ్ చంద్ర శేఖర్, అంకుష్, వందన, సోహన్ వీర్, అనీల్, ప్రణీత్ రెడ్డి, కేశిరెడ్డి, వేదాన్ష్, నాగ సాయి, దేవ్ చరణ్, విశాల్, హరినాన్షి, త్రివేద్, దుర్గ, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్



మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్29,(నినాదం న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీలోని గిర్మాపూర్, మేడ్చల్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ప్రక్రియను మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధృవీకరణ అంశాల జాబితాలో అంశాలన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూడాలని అదనపు కలెక్టరు సిబ్బందిని ఆదేశించారు.

## భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం





- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి, ఏప్రిల్ 29, (నినాదం న్యూస్) : భూభారతి చట్టం-2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్, తలకొండపల్లి మండలాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కల్వకుర్తి నియోజకవర్గం శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. జూన్ లో ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో నిర్వహించడం జరుగుతదని అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్క రైతు భూ పొరపాట్లను పరిష్కరించుకోవాలని, అందరూ సహకరించాలని అన్నారు. కల్వకుర్తి శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్-బి లో ఉన్న భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

కడ్తాల్, తలకొండపల్లి లోని అవగాహన సదస్సులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కడ్తాల్, తలకొండపల్లి తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మతల్లి ఆశీస్సులు..
## ప్రజలందరిపై ఉండాలి


- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



జవహర్ నగర్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ పరిధిలోని ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు జవహర్ నగర్ ప్రజలతో పాటుగా తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని ఆఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని ఆలయాల ద్వారానే సమాజంలో మంచి మార్పులు సాధించవచ్చునని ఆలయాలు సమాజ ప్రగతికి వేదికలని తెలిపారు. ఎల్లమ్మ తల్లి దీవెనలతో సుభిక్షంగా తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురవాలని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, నాయకులు బండి నవీన్ గౌడ్, నాయకులు ఆలూరు రాజశేఖర్, మూల సోమయ్య గౌడ్, దామోదర్ గౌడ్, జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్, కొండలు ముదిరాజ్, జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే బలం

- కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): ఏఐసీసీ, సిడబ్ల్యూసి అగ్రనాయకుల సమావేశంలో తీసుకున్న సంఘాటిత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమాయకపు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అభివృద్ధికి బలమైన పునాది అన్నారు. ప్రతి కార్యకర్త పదవుల కోసం కాకుండ పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మానంలో, కమిటీల ఏర్పాటును క్షేత్రస్థాయిలో పరిశీలించి బస్తి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ప్రతిష్టాత్మక నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సిడబ్ల్యూసి సమావేశంలో సంఘాటిత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు అది నాకు గుర్తింపు లభించేలా పార్టీ హై కమాండ్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపిలు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కార్పొరేటర్స్,మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ



అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): తిరుమలగిరి ఎమ్మార్వో అశోక్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ అశోక్ కుమార్ తన పదవీకాలంలో నీతి, నిజాయితీ తో పనిచేశారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. తాను మొదటి సారి ఎమ్మెల్యే అయిన తనకు ఎమ్మార్వో ఎంతో సహకారం అందించారని అన్నారు. ఆయన రిటైర్ అయినా కూడా ఆయన అనుభవాన్ని అవసరమైన చోట ఉపయోగించుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఇన్నేళ్లు ఉద్యోగబాధ్యతలు నిర్వహించిన ఆయన పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలు ఆరోగ్యంగా, కుటుంబంతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, ఎమ్మార్వో పాండునాయక్, హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి, ఆర్డీవో రామకృష్ణతో పాటు పలు మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## మంచి నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారం

- శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్‌కుమార్

చేవెళ్ల, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారమని కాబట్టి వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చడానికి కీ.శే.ఎం.నర్సింహస్వామి (బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్), అలాగే కీ.శే.వడ్ల మోనాచారి (సామాజిక కర్త) పేరిట చలివేంద్రాన్ని ప్రారభించిడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను చేయాలన్నారు. వికారాబాద్ రైల్వే శాఖ ఆఫీసర్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ అన్న పేరిట, వేణేంద్రచారి నాన్న పేరిట ప్రయాణీకుల దాహాన్ని తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ రవిందర్ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ వాళ్ళు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, టీచర్ ఆర్.కళావతి, ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్, కార్తిక్ యాదవ్, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వినయ్ కుమార్ గౌడ్, ధీరజ్, శ్రీశైలం, రైల్వే సిబ్బంధి, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు

- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం.
- సజావుగా ధాన్యం కొనుగోళ్లు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సైదాపూర్ మండల కేంద్రం లోని విశాల సహకార పరపతి సంఘం కళ్యాణ మండపంలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులకు మంత్రి హాజరయ్యారు.

మొదటగా సైదాపూర్ మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, కళ్యాణమంటపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇదే మండపంలో ఏర్పాటు,చేసిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమ నిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలుపొందుపరిచారని తెలిపారు.

అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు. రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చని తెలిపారు.

కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూసమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుధాకర్, డీసీఓ రామానుజా చార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు రమేష్, మంజుల, ఎంపిడీవో యాదగిరి పాల్గొన్నారు.




## కంప్యూటర్ కోర్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల జమ్మికుంట లో గత రెండు నెలలుగా కంప్యూటర్ విభాగం నిర్వహించిన కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సులు ఎంఎస్ ఎక్సెల్ ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్లలో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 65 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం చే సర్టిఫికెట్స్ ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అకాడమిక్స్ తో పాటుగా కంప్యూటర్ కోర్స్ లలో నైపుణ్యం పెంచుకున్న , విద్యార్థిని విద్యార్థులు జీవితంలో త్వరగా ఉన్నత శిఖరాలను చేరుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం కంప్యూటర్ విభాగం ఇంచార్జ్ వి కిరణ్ కుమార్, టి ఎస్ కే సి కో ఆర్డినేటర్ ఉమా కిరణ్, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, రాజుకుమార్, కంప్యూటర్ అధ్యాపకులు డాక్టర్ సుష్మ,డాక్టర్ రవి ప్రకాష్ రావు, ఎస్ రమేష్ మరియు డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.

## మున్సిపల్ కార్యాలయం పై ఎక్కి వికలాంగుడి నిరసన




**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో వికలాంగులకు సముచిత స్థానం కల్పించకుండా అధికారులు డబ్బులకు ఆశపడి ఇతరులకు ఇల్లు కేటాయిస్తున్నారంటూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన వికలాంగుడు డొంకటి కోటేశ్వర్ మున్సిపల్ కార్యాలయం పైకి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 887 సర్వే నెంబర్ లో వికలాంగులకు నివేషణ స్థలాలు కేటాయిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం కేటాయిస్తామని చెప్పినప్పటికీ ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ నాయకుల తల్లిదండ్రులకే వచ్చాయని ఆరోపించారు. తమకు న్యాయం జరిగినట్టయితే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## పార్టీ ఉల్లంఘనకు పాల్పడుతున్న పురుమల్ల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** 28 ఏప్రిల్ సోమవారం రోజున జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పార్టీ నాయకుల పై చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా కడిస్తున్నామని, వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జిల్లా ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ డిమాండ్ చేశారు. డీసీసీ కార్యాలయంలో గతంలో కూడా కార్యకర్తల సమావేశం ఏర్పాటు, చేసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ , జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పై జిల్లా నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు , పార్టీకి భవిష్యత్ లేదని కార్యకర్తలను అధైర్య పడేలా చేస్తున్నారని,పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకి అండగా ఉండాలన్నారు. పార్టీ లో సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్యలోనే చర్చించాలి కానీ, బహిరంగంగా మీడియా ముందు పార్టీకి నష్టం కల్గజేశాల ఎవరైనా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు అని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హెచ్చరించిన సంగతిని పడాల రాహుల్ గుర్తు

చేశారు.పార్టీ కోసం సంవత్సరాలు గా పనిచేసిన పార్టీ లో ఉంటూ, కాంగ్రెస్ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు పార్టీ ఇస్తుందని తెలియజేశారు , గతంలో ఇటీవల జరిగిన మీటింగ్ లో పురుమల్ల శ్రీనివాస్ జిల్లా నాయకులను విమర్శిస్తూ, వాక్యాలు చేశారని ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు గా ఉన్న శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్, ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ , ఆయన ఎవరిపై అక్కసు అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ, కాంగ్రెస్ నాయకుల మీద ఆరోపణలు చేయడం సహించబోమని హెచ్చరించారు, దీని వల్ల పార్టీ లో, కార్యకర్తలలో ఆందోళనలో పడే ప్రమాదం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పని చేసిన ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దని కోరారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికలకు రెండు నెలల ముందు పార్టీ లో చేరి టికెట్ రాగానే ప్రత్యర్థి అయిన గంగుల కమలాకర్ తో కుమ్మకు అయి అసెంబ్లీ ఎన్నికలో అస్త్ర సన్యాసం చేసి పార్టీనీ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధపు ప్రచారం లు చేస్తూ నాయకుల పై బురద జల్లడం చేస్తున్న పురుమల్ల శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ , రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ని కలిసి త్వరలోనే కోరుతా మన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్, యుజి. ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం. 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఐడి కార్డు అలాటెడ్ సెంటర్ పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు.

నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీసీఎల్ ఏడి. ఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసిపి మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన ఎన్‌సిసి కల్నల్ అధికారిని సన్మానించిన నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** నేటి సమాజంలో విద్యార్థుల్లో దేశభక్తిని రెట్టింపు ఉత్సాహంతో పెంపొందించాలని దేశాన్ని రక్షించడానికై అన్ని వేళలల్లో అందుబాటులో ఉండాలని తద్వారా సమాజంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ కు విచ్చేసినటువంటి నూతనంగా నియమింపబడిన కల్నల్ అధికారి ఎ.కె.జయంత పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యన్.సి.సి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలుపుతూ యన్.సి.సి వారి విధివిధానాలు చాలా ప్రశంసనీయమైనవని, పౌరులకు రక్షణ కవచంలాంటివని వారు అభివర్ణించారు. నూతనంగా నియమితులైన కల్నల్ అధికారి ఎ.కె. జయంతకి శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామని వారి ఆధ్వర్యంలో నిర్వహించబడే వివిధ కార్యక్రమాలకు చేయూతనిస్తామని విద్యార్థులను కూడా అధిక సంఖ్యలో ప్రోత్సహించి కార్యక్రమాలను విజయవంతం చేస్తామని చెప్పారు.జయంత మాట్లాడుతూ, అల్ఫోర్స్ పాఠశాలలో యన్.సి.సికి సంబందించిన ప్రణాళికలను చాలా చక్కగా రూపొందించడమే కాకుండా వాటిని సకాలంలో అమలుపరుస్తున్నారని ప్రశంసిస్తు పాఠశాల పాఠ్యాంశ ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులకు పలు నైతిక విలువలతో పాటు దేశ రక్షణకు సంబందించిన విషయాలు భోదించడం చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు.పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి సారధ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదని, సమాజ హితమైనవని సమాజ అభివృద్ధికి తోడ్పడుతాయని ప్రశంసించారు.అంతకు ముందు అధికారికి పూల మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యన్.సి.సి. అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ

- సిరిసేడులో ఉద్రిక్తత... పోలీసుల రంగ ప్రవేశం
- అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలి.. గ్రామస్తులు



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారంటూ మహిళలు ఆందోళనకు దిగిన ఘటన ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో చోటుచేసుకుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంత మంది డబ్బులు తీసుకుని అనర్హులకు ఇల్లు కేటాయిస్తున్నారంటూ ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సిరిసేడు గ్రామానికి 32 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కాగా దాదాపు 200కు పైగా అప్లికేషన్లు వచ్చాయి. కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల పేరిట డబ్బులు వసూలు చేసి అసలే ఇల్లు లేని వారికి కాకుండా గతంలో ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందంటూ మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ వాటర్ ట్యాంక్ పైకి సగం వరకు ఎక్కారు. అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని మహిళలను వారించడం తోపాటు ఆందోళన చేస్తున్న మహిళలను అక్కడి నుంచి తొలగించారు. అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అరికట్టండి

- మావోయిస్టులతో చర్చలు జరపండి
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అరికట్టాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.మంగళవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ రాష్ట్రం అనంతనాగ్ జిల్లా పహెల్గాం ప్రాంతంలోని బైసరన్ లోయ దగ్గర తీవ్రవాదులు జరిపిన కాల్పులను ఆయన తీవ్రంగా ఖం డించారు. ఇది పాకిస్తాన్, ఐఎస్ఐ కు సంబంధించిన చర్యగా కేంద్ర ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తున్నది గతంలో కూడా దేశవ్యాప్తంగా పాకిస్తాన్ ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలు ఈ దేశంలో జరిగాయి. బొంబాయి నగరంలో కసబ్ ఆధ్వర్యంలో జరిగిన నరమేధం, అంతకుముందు ముంబై బ్లాస్టులు, హైదరాబాద్ నగరంలో జరిగిన గోకుల్ చాట్, లుంబిని పార్క్ బాంబు బ్లాస్టులు ఇలా ఎన్నో సంఘటనలు గతంలో జరిగి నప్పుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ను తప్పుపట్టారు. మరి ఇప్పుడు మోడీ పీఎం అయిన తర్వాత ఉరు ఆర్మీ క్యాంప్ మీద జరిగిన సంఘటన, పుల్వామా లో సైనికుల మీద జరిగిన దాడి, ఇప్పుడు మామూలు యాత్రికులైన పౌరుల మీద జరిగిన దాడిని శాశ్వతంగా కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బైసరన్ లో 1000 ఎకరాల లోయ మైదానంలో సెక్యూరిటీ ఎందుకు లేదు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుం దన్నారు.కేంద్ర ప్రభుత్వం దీని మీద తగిన చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఉన్నంతవరకు కూడా ఇటువంటి చర్యలకు పాకిస్తాన్ గతంలో పాల్పడింది, భవిష్యత్తులో కూడా పాల్పడుతుంది అన్నారు. ఇప్ప టికైనా భారత దేశ అఖిల పక్షాలు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, డీఎంకే, బిఆర్ఎస్ , తదితర పార్టీలు, తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఈ బృందానికి నాయకత్వం వహించి ప్రధానమంత్రి మోడీని కలిసి దీన్ని ఒక సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఆలోచించి పరిష్కరిం చాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్య క్షులు కొరివి వేణుగోపాల్ కోరారు. ఈ మీడియా సమావేశంలో కొంపెల్లి రవీందర్, శ్రీరాముల కిషన్ , బైరం రాజేందర్, గాజం నరేందర్, నాగరాజు, అమృత రావు లు పాల్గొన్నారు.

## నేడే పదవ తరగతి పరీక్ష ఫలితాలు

- ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితంలో ఫెయిల్ అయినట్టు కాదని జీవితం చాలా విలువైనదని క్షణిక ఆవేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని ప్రముఖ వైద్యులు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నేడు తెలంగాణలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయని ఈ నేపథ్యంలో పరీక్ష ఫలితాలు ఏ విధంగా వచ్చిన విద్యార్థులు స్వాగతించాలని పరీక్ష పాసైన వారు సంతోషంగా ఉంటారని ఫెయిల్ అయిన వారు మళ్లీ పరిషత్ రాయడానికి సిద్ధంగా ఉండి ముందుకు కొనసాగాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కనిపెట్టుకొని ఉండాలని పరీక్ష ఫెయిల్ అయితే జీవితంలో ఫెయిల్ అయినట్టు కాదని వారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని అనవసరంగా వారిపై విరుచుకు పడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని అలాంటి పనులు చేయకుండా వారికి అండగా ఉండి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు. ఓటమి గెలుపుకు మెట్టు కావాలని ఒక్కసారి ఫెయిల్ అయితే మళ్లీ మళ్లీ ప్రయత్నం చేయాలని ధైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ఆయన ఈ సందర్భంగా కోరుకు న్నారు. క్షణికా ఆవేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని మంచి భవిష్యత్తు కోసం గట్టిగా



పోరాటం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ముస్లింల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం వక్ఫ్ సవరణలు చేపట్టింది

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం చేపట్టిందని, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి



అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు.

అయితే వక్ఫ్‌యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు,ఎవరికి జవాబు దారిగా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరిం చడానికి వీలుగా వక్ఫ్సవరణ చట్టం ప్రవేశపెట్టిం దన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు.

లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈ రోజుకి 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతని వ్వాలనే ఆలో చన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ఈ ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్లశ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి , బోనాల మోహన్ ,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్ , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ,చిందం అంజి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల వెల్లుల్లితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు




.నల్ల వెల్లుల్లిని ఎప్పుడైనా చూశారా..? సాధారణ వెల్లుల్లిని ప్రత్యేక ఉష్ణోగ్రత వద్ద 15 రోజులు పులియబెడితే నల్ల వెల్లుల్లి తయారవుతుంది. తెల్ల వెల్లుల్లితో పోల్చుకుంటే ఇది తక్కువ ఘాటుగా ఉంటుంది.కానీ, నల్ల వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల వెల్లుల్లి యాంటీఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు, ఇతర బయోయాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నల్ల వెల్లుల్లిలో యాంటీ-ఆక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడతాయి. దీర్ఘ కాలిక వ్యాధుల బారి నుంచి కాపాడతాయి. రక్తపోటును నియంత్రించడంలో నల్ల వెల్లుల్లి మంచి పాత్ర పోషిస్తుంది. కొలస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండె సంబంధిత రోగాల బారి నుంచి కాపాడుతుంది.రోజూ పరగడుపున నల్ల వెల్లుల్లి తింటే బ్లడ్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. నల్ల వెల్లుల్లిలో ఉండే అలిసిన్ అనే సమ్మేళనం జీవక్రియల్ని వేగవంతం చేస్తుంది. తద్వారా శరీరంలో పేరుకున్న కొవ్వులు, క్యాలరీలు కరుగుతాయి. అధిక బరువును తగ్గించడంలో తోడ్పడుతుంది. నల్లవెల్లుల్లిలోని కొన్ని సమ్మేళనాలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఫలితంగా ఇన్ఫెక్షన్లు, అలెర్జీలు దరి చేరకుండా ఉంటాయి.నల్ల వెల్లుల్లిలోని ప్రీ బయోటిక్స్ ఉంటాయి. ఇవి ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. మెరుగైన జీర్ణక్రియకు సహాయపడతాయి. నల్ల వెల్లుల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది. అలాగే కేన్సర్ కణాల వృద్ధిని కూడా అరికడుతుంది. నల్ల వెల్లుల్లిలో ఉండే యాంటిఆక్సిడెంట్లు మెదడు కణాల దెబ్బతినడం నుండి రక్షిస్తాయి. తద్వారా అల్జీమర్స్, డిమెన్షియా వంటి వయసు సంబంధిత రుగ్మతలను నివారించడంలో సహాయపడతాయి.


## నెయ్యి కాఫీ తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు తెలుసా..?

.నెయ్యిలో ఉండే కొవ్వులు జీర్ణక్రియను ఉత్తేజపరుస్తాయి. శక్తిని అందిస్తాయి. నెయ్యి కాఫీ జీర్ణక్రియను, ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నెయ్యి కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి కొన్ని ప్రయోజనాలు చేకూరుతాయి.ఉదయాన్నే నెయ్యి కలిపిన కాఫీ తాగితే శరీరానికి పోషకాలు అందడం, బరువు తగ్గడం సహా బెనెఫిట్స్ ఉంటాయి. కాఫీలో నెయ్యి కలుపుకుని తాగుతుంటే అది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడు తుంది. నెయ్యి కాఫీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఒత్తిడి తగ్గుతుంది. కాఫీలో ఉండే కెఫిన్ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.నెయ్యిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. నెయ్యి కాఫీలో చక్కెర లేకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

.తెలంగాణ రాష్ట్రంలో వేసవి ఎండలు దారెత్తిస్తున్నాయి. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌ల కిడ్నీలలో రాళ్లు ఏర్పడే కేసులు రెండు నుంచి రెండున్నర రెట్లు పెరిగాయని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) తన నివేదికలో తెలిపింది.డీహైడ్రేషన్, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, విపరీతంగా ఎండల్లో తిరగడం వల్ల రోజుకు సుమారు 300 నుంచి 400 మంది రోగులు కిడ్నీలో రాళ్ల సమస్యతో ఏఐఎన్‌యూకి వస్తున్నట్లు తెలిపింది. అసలు వేసవి అంటేనే "స్టోన్ సీజన్" అంటారు. ఈ కాలంలో ముఖ్యంగా కిడ్నీలకు చాలా ప్రమాదం పొంచి ఉంటుంది. ప్రధానంగా శరీరంలో నీరు ఆవిరి అయిపోవడం, ఉప్పు ఎక్కువగా తినడం, తగినంత నీరు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల వేసవిలో కిడ్నీలలో రాళ్లు ఎక్కువగా ఏర్పడతాయి.



# వేసవిలో పెరిగిపోతున్న కిడ్నీ స్టోన్ సమస్యలు



.కిడ్నీ రాళ్లకు ప్రధాన కారణాలు..ఏఐఎన్‌యూకు రోజుకు సగటున 300 నుంచి 400 వరకు కిడ్నీలో రాళ్ల కేసులు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో రోగుల తాకిడి బాగా ఎక్కువైంది.రాష్ట్ర వ్యాప్తంగా శీతాకాలంతో పోలిస్తే ఈ బాధితుల సంఖ్య వేసవిలో రెట్టింపు దాటిపోయింది.జంక్ ఫుడ్ తినడం, ఎక్కువగా కదలకపోవడం, తగినంత నీరు తాగకపోవడంతో పిల్లలు, యువతలో ఈ సమస్య ఎక్కువవుతోంది.10-17 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఈ రాళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పాఠశాలలో ఉన్నప్పుడు నీళ్లు తాగకపోవడం, స్నాక్స్ ప్యాకెట్లు కొని తినడం, కూల్ డ్రింకులు తాగడం దీనికి కారణం.పురుషులతో పోలిస్తే మహిళలకు ఈ సమస్య కొంత తక్కువే (సుమారు 40% తక్కువ). కానీ, గర్భవతులుగా ఉన్నప్పుడు ఈ సమస్య వస్తే, సకాలంలో గుర్తించకపోతే ముప్పు ఎక్కువ.పిల్లల్లో ఈ సమస్య వల్ల దీర్ఘకాలంలో వారి కిడ్నీల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది.ఈ సందర్భంగా ఏఐఎన్‌యూకు చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ తైఫ్ బెండెగెరి మాట్లాడుతూ.. 'కిడ్నీలో రాళ్ల కేసులు ఈసారి అసాధారణంగా పెరిగాయి. ముఖ్యంగా పిల్లలు, యువతలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. వేడి పెరిగిపోవడం, తగినంత నీరు తాగకపోవడం ఇందుకు ప్రధాన కారణాలు. పాఠశాలకు వెళ్లే పిల్లలు జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల వారికి ఈ కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువ అవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ రాళ్ల సమస్య కేవలం పెద్దవాళ్లది మాత్రమే అనుకోకూడదు. పిల్లల తల్లిదండ్రులతో పాటు పాఠశాలలు కూడా దీనిపై అవగాహన కలిగించాలి. తగినంత నీళ్లు తాగడం, సరైన ఆహారం తీసుకోవడం, సమస్యను త్వరగా గుర్తించడం వల్ల ప్రమాదం నుంచి వేగంగా బయటపడొచ్చు. ముఖ్యంగా.. వేసవి నెలల్లో ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి' అని సూచించారు.

- జాగ్రత్తగా ఉండండిలా తగినన్ని నీళ్లు తాగాలి. మూత్రం స్పష్టంగా, లేతరంగులో ఉండేలా చూసుకోవాలి.
- ఉప్పు, ప్రాసెస్డ్ ఆహారం, జంతువుల కొవ్వు పదార్థాల వాడకం తగ్గించాలి.
- ముఖ్యంగా పిల్లల్లో జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ చిరుతిళ్లు, కూల్ డ్రింకుల వాడకం మానేయాలి.
- స్కూల్లో ఉన్నప్పుడు, ఇళ్ల దగ్గర కూడా తగినన్ని నీళ్లు తాగేలా చూడాలి.
- కుటుంబంలో ఎవరికైనా గతంలో కిడ్నీ రాళ్లు ఏర్పడితే మరింత జాగ్రత్తగా ఉండాలి.
- ఎప్పటికప్పుడు కిడ్నీ పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా పిల్లలకు కారణం లేకుండా కడుపునొప్పి రావడం, తరచు మూత్ర విసర్జనకు ఇబ్బంది పడడం లాంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులకు చూపించాలి. తగినన్ని నీళ్లు తాగడం వల్ల సమస్యను దూరం పెడుతుంది.

## చికెన్ లవర్స్‌కు షాక్..
## వారానికి ఎంత చికెన్ తినాలి..?



.న్యూట్రియెంట్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, వారానికి 300 గ్రాముల కంటే ఎక్కువ చికెన్ లేదా ఇతర కోళ్ల మాంసం తినడం వల్ల మొత్తం మరణ రిస్క్ 27% పెరుగుతుందని, అలాగే గ్యాస్ట్రోఇంటెస్టినల్ క్యాన్సర్ల వల్ల మరణించే రిస్క్, ముఖ్యంగా పురుషులలో, రెట్టింపు కంటే ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఇటలీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ 2006 నుండి 2024 వరకు 4,869 మందిపై ఈ అధ్యయనం నిర్వహించింది. 300 గ్రాముల కంటే ఎక్కువ కోళ్ల మాంసం తినే వారిలో, 100 గ్రాముల కంటే తక్కువ తినే వారితో పోలిస్తే, మరణ రిస్క్ 27% ఎక్కువగా ఉంది. ముఖ్యంగా కడుపు, పేగు, ప్యాంక్రియాస్ వంటి 11 రకాల గ్యాస్ట్రోఇంటెస్టినల్ క్యాన్సర్ల రిస్క్ గణనీయంగా పెరిగింది.

.క్యాన్సర్ రిస్క్‌కు కారణాలు

అధ్యయనం ప్రకారం, ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద వండడం లేదా చికెన్‌ను కాల్చడం వంటి వంట పద్ధతులు క్యాన్సర్‌కు కారణమయ్యే సమ్మేళనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఈ సమ్మేళనాలు శరీరంలో క్యాన్సర్ రిస్క్‌ను పెంచుతాయని పరిశోధకులు సూచిస్తున్నారు. అందుకే, చికెన్ వినియోగాన్ని మితంగా ఉంచాలని, ఆవిరితో ఉడికించడం లేదా బేకింగ్ వంటి పద్ధతులను ఎంచుకోవాలని సిఫారసు చేస్తున్నారు. అలాగే, చికెన్‌కు బదులుగా సీఫుడ్‌ను ఎంచుకోవడం వల్ల ఈ రిస్క్‌ను తగ్గించవచ్చని వారు అంటున్నారు.

.అధ్యయనం పరిమితులు

ఈ అధ్యయనం కొన్ని పరిమితులను కలిగి ఉంది. ఇందులో ప్రాసెస్డ్ కోళ్ల మాంసం, శారీరక శ్రమ స్థాయిలు, లేదా ఇతర ఆహార అలవాట్లను పరిగణనలోకి తీసుకోలేదు. అలాగే, ఇది ఒక గమనిక అధ్యయనం (అబ్జర్వేషనల్ స్టడీ) కావడం వల్ల, చికెన్ తినడం వల్లే క్యాన్సర్ వస్తుందని ఖచ్చితంగా నిరూపించలేదు. అందుకే, ఈ ఫలితాలను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.


.చికెన్ లవర్స్ ఏమంటున్నారు?

ఎక్స్ లో కొందరు ఈ అధ్యయనం గురించి చర్చిస్తూ, దాని ఫలితాలను గమనించినప్పటికీ, దాని పరిమితుల గురించి కూడా ప్రస్తావించారు. కొందరు ఈ ఫలితాలు ప్రాథమికమైనవని, వాటిని పూర్తిగా నమ్మే ముందు మరింత పరిశోధన అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అలాగే ఆహారంలో సమతుల్యతను పాటించాలని సూచిస్తున్నారు.

.ఆరోగ్యకరమైన ఆహార సిఫార్సులు

ఆరోగ్య నిపుణులు సమతుల్య ఆహారం కోసం ప్రోటీన్ మూలాలను వైవిధ్యపరచాలని సూచిస్తున్నారు. చికెన్‌తో పాటు చేపలు, కాయధాన్యాలు, లేదా మొక్కల ఆధారిత ప్రోటీన్‌లను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అధిక మోతాదులో చికెన్ తినడం వల్ల కలిగే సంభావ్య రిస్క్‌లను తగ్గించడానికి ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. వ్యక్తిగత ఆహార సలహా కోసం ఎల్లప్పుడూ వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

### అక్షయ తృతీయ రోజున
## బంగారం కొనేందుకు శుభ సమయం ఇదే



.బంగారం కొనుగోళ్లకు శుభసూచకంగా భావించే అక్షయ తృతీయ వచ్చేసింది. కాసేపట్లో అక్షయ తృతీయ తిథి ప్రారంభం కాబోతోంది. వివిధ రకాల శాస్త్రాల ప్రకారం అక్షయ తృతీయ రేపు అయినప్పటికీ..తిథి ప్రారంభం మాత్రం కాసేపట్లో.. అంటే.. 5గంటల 32 నిమిషాలకు మొదలు కానుంది. ఈ లెక్కన రేపు మధ్యాహ్నం 2గంటల 15నిమిషాలకు వరకు అక్షయ తృతీయ కొనసాగనుంది. దీంతో ఉదయం 5.32 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 గంటల మధ్యలో ఎప్పుడైనా బంగారం కొనొచ్చు. అయితే.. తిథి ఎప్పుడు ప్రారంభమైనా.. శాస్త్రం ప్రకారం అక్షయ తృతీయను రేపే జరుపుకోనున్నారు.వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడవ తిథిని అక్షయ తృతీయగా భావిస్తారు. అక్షయ తృతీయ రోజున పవిత్ర కార్యాలు, దానాలు, పూజలు, హోమాలు లాంటివి నిర్వహిస్తే శాశ్వతమైన ఫలితాలు ఇస్తుంటాయని పండితులు చెప్తుంటారు. బంగారు కొనుగోళ్లతో దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని నమ్ముతుంటారు. అక్షయ తృతీయ రోజున బంగారం కొనడం శుభప్రదంతోపాటు.. శాశ్వతమైన సంపద చేకూరుతుందని భావిస్తారు. అందుకే.. ఈ శుభ దినాన బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అందులోనూ.. ఈ సారి.. అక్షయ తృతీయకు.. రోహిణి నక్షత్రం కూడా కలిసి రావడాన్ని మరింత పవిత్ర దినంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ఈ సారి బంగారం కొనుగోళ్లు ఎలా ఉంటాయనేది ఇంట్రస్టింగ్‌గా మారుతోంది.ఇదిలావుంటే.. గోల్డ్ కొనుగోళ్లకు కేరాఫ్ అయిన అక్షయ తృతీయ వేళ బంగారం ధర పెరగడం షాకిస్తోంది. కొద్దిరోజులుగా తగ్గుతూ వస్తున్న పసిడి ధర.. మళ్లీ పరుగు పెడుతోంది. వారం రోజుల నుంచి తగ్గుతూ వస్తున్న బంగారం రేటు.. ఇవాళ స్వల్పంగా పెరిగింది. 24 క్యారెట్స్ బంగారం ధర 490 రూపాయలు పెరగడంతో పది గ్రాముల గోల్డ్ రేటు 98వేల 900 రూపాయలకు చేరింది. 22 క్యారెట్స్ బంగారం ధర 450 రూపాయలు పెరిగి.. 91వేల 580 రూపాయలకు చేరింది. ఇక.. అక్షయ తృతీయ నాటికి బంగారం ధర మరింత తగ్గుతుందని భావించిన కొనుగోలుదారులకు పసిడి ధర పెరుగుదలతో నిరాశ ఎదురవుతోంది.

### అధిక భద్రత.. మంచి రాబడి..
## మహిళలకు ఈ పథకాలు బెస్ట్..!

.మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయి. వారు ఆర్థిక స్వావలంభన సాధించేందుకు దోహదపడుతున్నాయి. అయితే అలాంటి పథకాలపై మన మహిళలకు అంతగా అవగాహన ఉండటం లేదు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రత కోసం లాభదాయకమైన అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. ఇప్పటికే కొన్ని పథకాలు అందుబాటులో ఉండగా.. ఇంకా కొత్త పథకాలు తీసుకురావడంతో పాటు పాత పథకాలను కూడా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తూ.. మరింత ఆకర్షణీయంగా మార్చుతోంది. అలాంటి బెస్ట్ పథకాలు ప్రత్యేకించి మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**.పోస్టాఫీస్ మంత్లీ ఇన్ కమ్ స్కీమ్(ఎంఐఎస్)..**

పోస్టాఫీస్ నిర్వహించే ఈ పథకం స్థిరమైన ఆదాయం నెలనెలా కావాలనుకునే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలో ఒకసారి పెట్టుబడి పెట్టి.. ప్రతి నెలా వడ్డీని పొందొచ్చు. ప్రస్తుతం వడ్డీ రేటు 7.40గా ఉంది. సింగిల్ గా లేదా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. దీనిలో కనిష్టంగా రూ. 1000 నుంచి గరిష్టంగా సింగిల్ అకౌంట్లో రూ. 9లక్షలు, జాయింట్ ఖాతాలో అయితే రూ. 15లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు.


**.సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్‌వై)** ఇది ఆడ పిల్లలకు ఉద్దేశించిన పథకం. వారి చదువులు, పెళ్లి ఖర్చుల కోసం తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉద్దేశించిన పథకం ఇది. ఇది అత్యధిక వడ్డీని అందించే స్కీమ్. 8.20శాతం వడ్డీ రేటు ఉంటుంది. 10ఏళ్ల లోపు వయసున్న ఆడ పిల్లల పేరు మీ అకౌంట్ ఓపెన్ చేయాలి. 15ఏళ్ల పాటు పెట్టుబడి కొనసాగించాలి.

## కస్టమర్లకు దిమ్మదిరిగే ఆఫర్..
## ఓలా స్కూటర్లపై రూ.40 వేల తగ్గింపు!

.ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకుపోతున్నాయి. కంపెనీ వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తూ వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి. ఇక పెట్రోల్,డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఓలా తన ఎలక్ట్రిక్ వాహనాలపై బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. అక్షయ తృతీయ శుభ సందర్భానికి ముందు ఓలా ఎలక్ట్రిక్ మొత్తం 1 పోర్ట్‌ఫోలియోపై ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలతో సహా 72-గంటల ఆఫర్లను ప్రకటించింది. 72 గంటల రష్‌లో భాగంగా వినియోగదారులు +వఅ 2, +వఅ% 3 మోడళ్లపై భారీ తగ్గింపును అందిస్తోంది. ఓలా ఎస్1 పోర్ట్ పోలియోపై బంపర్ రాయితీని ప్రకటించింది. జెన్2, జెన్3 మోడళ్లపై ఏకంగా రూ.40వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. అంతేకాదు.. ఉచితంగా వారంటీని కూడా అందిస్తోంది. ఈ తగ్గింపు ఆఫర్లు ఏప్రిల్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉండనున్నాయి. అయితే ఓలా ఎంపిక చేసిన స్కూటర్లపై మాత్రమే ఈ ఆఫర్ల ఉండనుంది. అంతేకాదు బుకింగ్ చేసుకున్న స్కూటర్లను ఒకే రోజులో కస్టమర్లకు డెలివరీ చేయనుంది.

**.ఇది కూడా :** జియో వినియోగదారులకు బంపర్ ఆఫర్.. తక్కువ ధరల్లో 200 రోజుల చెల్లుబాటు ప్లాన్ ఓలా జెన్2 ఎస్1 ఎక్స్ 2%kWh బ్యాటరీ సామర్థ్యంతో ఉన్న స్కూటర్ ధర రూ.67,499 (ఆఫర్లతో కలిపి)ఉంది. అలాగే 3%నెౌస్త్ర% బ్యాటరీ స్కూటర్ ధర రూ.83,999 ఉండగా, 4kWh బ్యాటరీ కలిగిన స్కూటర్ ధర రూ. 90,999 వరకు ఉంది. అలాగే kWh1 ప్రో ధర రూ.1,11,999 నుంచి ప్రారంభం అవుతాయి. జెన్3 పోర్ట్‌ఫోలియోలో ఎస్1 ఎక్స్ తరహాలో తీసుకువచ్చిన స్కూటర్లలో 2%kWh బ్యాటరీ వేరియంట్ ధర రూ.73,999 ఉండగా, అదే 3kWh రేటు రూ.92,999 వద్ద ఉంది. అలాగే 4%kWhధర రూ.1,04,999, అలాగే kWh1 ఎక్స్ం 4kWh బ్యాటరీతో ఉన్న స్కూటర్ ధర రూ.1,09,999 ఉంది. అలాగే kWh1 ప్రోం 4kWh స్కూటర్ ధర రూ.1,48,999 ఉండగా, 5.3%kWh కలిగిన బ్యాటరీ స్కూటర్ ధర రూ.1,88,200, kWh 3%kWh బ్యాటరీ స్కూటర్ ధర రూ.1,12,999 ఉంది. అలాగే 4%kWh బ్యాటరీ ఉన్న స్కూటర్ వేరియంట్ ధర రూ.1,29,999గా ఉంది.

## ఎస్ఐపీ, లంప్సమ్ విధానాల్లో ఏది బెస్ట్



.సాధారణంగా పెట్టుబడి ప్రధాన ఉద్దేశం అధిక ఆదాయం సంపాదించడమే. కాబట్టి సక్రమమైన వ్యూహాలు, మార్కెట్ పై అవగాహన అవసరం. దీనికోసం పెట్టుబడిదారులు ఎందుకు, ఎలా, ఎక్కడ అనే విధానంలో ముందుకు వెళ్లాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.వీటిలో ఎందుకు అనే మీ ఆర్థిక లక్ష్యం, ఎలా అనేది మీకు వచ్చే నగదుపై ఆధారపడి ఉంటుంది. అంటే సిప్, లంప్సమ్ విధానాల్లో పెట్టుబడి పెట్టడం, చివరిగా ఎక్కడ అంటే రాబడినిచ్చే ఫండ్స్ ను ఎంపిక చేసుకోవడం. ఈ మూడింటినీ సక్రమంగా నిర్వహిస్తే మీ ఆర్థిక విజయానికి తిరుగు ఉండదు.ప్రతినెలా వాయిదాల రూపంలో పెట్టుబడి పెట్టే విధానాన్ని సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్) అంటారు. అలా కాకుండా ఒకే సారి డబ్బును ఇన్వెస్ట్ చేస్తే దాన్ని లంప్సమ్ అంటారు. ఈ రెండు మధ్య తేడాల్లోకి వెళితే.. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి సిప్ లు ఉపయోగపడతాయి. అస్థిర మార్కెట్ల పరిస్థితుల్లో ఇవి మంచి ఎంపికగా మారతాయి. ఎందుకంటే రూపాయి విలువ తగ్గినప్పుడు మీరు యూనిట్లను కొనుగోలు చేయవచ్చు. నెలవారీ ఆదాయం పొందే వారికి సిప్ లు మంచి ఎంపిక. అయితే సిప్ లను కాలానుగుణంగా పెంచుకుంటూ వెళ్లకపోతే మీరు అనుకున్న ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోలేకపోవచ్చు.లంప్సమ్ పెట్టుబడులు మరో రకమైన ప్రయోజనం కలిగిస్తాయి. ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెడితే దానికి అనుగుణంగా రాబడిని ఇచ్చే మార్గాలను ఎంపిక చేసుకోవచ్చు. వాటిలో లాభదాయకమైన దానిలో ఇన్వెస్ట్ చేయవచ్చు. అంటే వన్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ అన్నమాట. తక్కువ సమయంలో పని పూర్తవ్వడంతో పాటు ప్రతి నెలా ఆలోచించే అవసరం ఉండదు. అయితే ఏకమొత్తంలో పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ కూడా ఎక్కువే ఉంటుంది. మార్కెట్ క్షీణిస్తే పెట్టుబడి ప్రమాదంలో పడుతుంది. ఈ విధానంలో లాభాలూ ఎక్కువే, రిస్కు కూడా ఎక్కువే.ఏది ఏమైనా సిప్, లంప్సమ్ పెట్టుబడులు అనేవి మీకు వచ్చే ఆదాయానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలి. ఇవి దీర్ఘకాలంలో రాబడిని ఇస్తాయి . కాబట్టి మీ ఆదాయాన్ని జాగ్రత్తగా ఖర్చు చేసి, కుటుంబ అవసరాలకు పోను మిగిలిన దాన్ని ఇన్వెస్ట్ చేయాలి. అప్పుడు మీరు ఆర్థికంగా విజయం సాధించే అవకాశం ఉంటుంది.

## మార్కెట్

### ప్రపంచానికి 'బంగారు కొండ' ఆ దేశం -మనమేమి తక్కువ కాదండోయ్..!



.ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు భారీగా బంగారం నిల్వలను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కూడా ఇదే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. వీలైనంత ఎక్కువ బంగారం కొనుగోలు చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో మన దేశంలో అసలు బంగారం నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటోంది? అందుకు గల ప్రధాన కారణాలు ఏమిటి? తెలుసుకుందాం రండి..

**.ఆర్బీఐ వద్ద బంగారం ఎంతంటే..?**

ప్రపంచ దేశాలన్నీ వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలు ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 879టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా నంబర్ వన్ స్థానంలో ఉంది. దాని వద్ద 8,133.46 టన్నులు ఉంది. ఆ తర్వాత స్థానంలో జర్మనీ 3,351.53 టన్నులు, ఇటలీ వద్ద 2,452.84 టన్నులు, ఫ్రాన్స్ 2,436.94 టన్నులు, చైనా 2,264.32 టన్నులు, స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏడు కాగా.. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్ 845.97 టన్నులతో ఎనిమిదో స్థానంలో ఉంది. మన ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం కిలోలలో చూస్తే 8,79,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ వేల కోట్ల డాలర్లు ఉంటుంది. మన కరెన్సీలో చూస్తే గ్రాముకు రూ. 10వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ. 8.79 లక్షల కోట్లు అవుతుంది. మన దేశ విదేశీ మారక నిల్వలో బంగారం వాటా 11.7శాతంగా ఉంది.

**నిల్వలు ఎందుకు పెంచుకోవాలి..**

.ప్రపంచ మార్కెట్ పై ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వంటి ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అంతేకాక అత్యంత విశ్వసనీయ రిజర్వ్ కరెన్సీగా ఉన్న అమెరికన్ డాలర్ తన ప్రాధాన్యతను కోల్పోతోంది. ఈ క్రమంలో బంగారం అనేది ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం సమయంలో ఇది విలువను కాపాడుతుంది. అందుకే అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై దృష్టి పెట్టాయి. ఆర్బీఐ కూడా ఈ విషయంలో చురుకుగానే వ్యవహరిస్తోంది. 2024లో 72.6 టన్నులు, 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరో 2.8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.

## జెకెపి షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్



మంథని టౌన్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): మంథని పట్టణంలోని లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం 43 మంది విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 12 జూనియర్ రెడ్, 10 ఎల్లో బెల్ట్ , 07 ఆరెంజ్ బెల్ట్ , 6 గ్రీన్ బెల్ట్, 2 బ్లూ బెల్ట్, 2 పర్పుల్ బెల్ట్, 4 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. అలాగే గ్రేడింగ్ టెస్ట్ లో హాజరైన అందరి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా షోటో కాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య మాట్లాడుతూ క్రమ శిక్షణ,శరీరదృఢత్వం, ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది అని తెలిపారు.అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగా కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలని సూచించారు. గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభను కనబరచిన షోటో కాన్ విద్యార్థులను జె కె ఏ సౌత్ ఇండియా ఇంఛార్జి రాపోలు సుదర్శన్ అభినందించారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



పెద్దపల్లి,ఏప్రిల్29(నినాదం): పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీత కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

## లారీ పైనుంచి పడి హమాలీ మృతి



ధర్మారం ఏప్రిల్ 29( నినాదం న్యూస్): ధర్మారం మార్కెట్ యార్డు లో వరి ధాన్యం లోడు చేస్తూ హమాలి లారీ పై నుండి జారిపడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ధర్మారం గ్రామానికి చెందిన, మెడవేని రాజేశం, (57 )సం, వడ్ల లారీ (టీఎస్ 02 టీఏ 6255)లోడు చేస్తుండగా అదే సమయంలో డ్రైవర్ గుర్రాల మల్లేశం తన లారీ ని నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ముందుకు పోనివ్వడం వల్ల రాజేశం లారీ పై నుండి కింద పడిపోయి నాడని. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం దావాఖానకు తీసుకుపోగా చికిత్స పొందుతూ చనిపోయడని మృతుని భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు పాడు. మృతునికి కొడుకు కూతురు సంతానం ఉన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థినికి అభినందనలు

- సీఎండీ బలరాం



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన సింగరేణి ఉద్యోగి కూతురు రెంక వైష్ణవిని సింగరేణి సంస్థ సి.ఎం.డి బలరాం నాయక్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో వైష్ణవి సత్తాచాటింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు ఏకంగా 437 సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం, ఉమ్మడి ఆదిలాబాద్ టాపర్ గా నిలిచింది. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5 భూగర్భగనిలో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రెంక చంద్రమౌళి కూతురు వైష్ణవి. సింగరేణి సిఎండి బలరాం నాయక్ వైష్ణవిని ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కార్యాలయంకు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. 440 మార్కులకు 437 సాధించడం చాలా గర్వకారణమని శుభాకాంక్షలు తెలియజేశారు తల్లిదండ్రులను అభినందించారు. సింగరేణి పిల్లలు వివిధ రంగాల్లో సత్తా చాటుతుండడం సంతోషకరమన్నారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లోనూ టాపర్ గా నిలిచి నీట్ లో మంచి ర్యాంకు సాధించి టాప్ కాలేజీలో మెడిసిన్ పూర్తిచేసి మంచి వైద్యురాలుగా గుర్తింపు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ఎంతో కాంపిటీషన్ ఉన్న నీట్ లో, ఐఐటీ లో సింగరేణి పిల్లలు పెద్ద సంఖ్యలో సీట్లు సాధించాలన్నారు. ఇప్పటికే రామగుండం మెడికల్ కాలేజీకి ఆర్థిక సహకారం అందించడం ద్వారా అందులో ఏటా సీట్లు సింగరేణి పిల్లలకు ప్రత్యేక కోటాగా పొందటం జరిగిందని బలరాం నాయక్ గుర్తు చేశారు. ఆ అవకాశాన్ని మరింత సద్వినియోగపరుచుకొని ఎక్కువమంది సింగరేణి ఉద్యోగుల పిల్లలు మెడిసిన్ సీట్లు సాధించి భవిష్యత్తులో మంచి వైద్యులుగా అటు సమాజానికి ఇటు సింగరేణికి సేవలందించాలని కోరారు.

## సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ పేర్కొన్నారు. మంగళ వారం రూప్సీ నగర్ లో సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నిరంతర భద్రత ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెమెరాలు నిరోధిస్తాయని వాటి ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు గుర్తించాలని పేర్కొన్నారు. జనసంచారం ఎక్కువ ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రధాన పాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనాల కేసులు తక్కువ సమయంలో చేదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై
# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదు

- చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్న ఎంపి చామల

హైదరాబాద్,ఏప్రిల్29(నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పాక్ పై ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లండి అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేసినపుడు నాయకుడు అనేవాడు ఆలోచించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, భారతదేశాన్ని కాపాడే పార్టీ. నరేంద్ర మోదీని ప్రసన్నం చేసుకోవాలి అనుకుంటే,భారత ప్రధాన మంత్రి నివాసం) లో డ్యాన్స్ వేసుకుంటూ కూర్చోవాలి. లేకుంటే రాజకీయాలు మానేసి, రెండు సినిమాలు తీసి నరేంద్ర మోదీని ప్రసన్నం చేసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మా మనోభావాలు, ప్రజల, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడవద్దు. మీ నాయకుని లెక్క కుల మతాల మధ్య చిచ్చు పెట్టట్లేదని అన్నారు. నిజంగా నిలదీయాలి అంటే మీ నాయకుడినే నిలదీయాలని ఎంపి అన్నారు. నలుగురు వచ్చి కాల్చిపోతే మీరు పిట్ట కథలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. పవన్ కళ్యాణ్ అడగవలసింది.. నలుగురు ముష్కరులు 28 మందిని చంపితే వారం రోజుల నుంచి అరెస్టు చేయకుండా ఎవరి వైఫల్యం జరిగిందో అడగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యమా? ఇంటెలిజెన్స్ వైఫల్యమా? కాశ్మీర్‌లో 370 లేకుండా చేసి ప్రశాంత వాతావరణం తీసుకొచ్చిన అని చెప్పిన నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.




### జిల్లా వైద్యాధికారిపై పెట్టిన అక్రమ కేసు
# వెంటనే ఉపసంహరించుకోవాలి

- ధర్మ సమాజ్ పార్టీ నేతలు



సుల్తానాబాద్,ఏప్రిల్ 29(నినాదం న్యూస్): జిల్లా వైద్యాధికారి ప్రసన్న పై ఓ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోకపోతే ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్ని చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షు లు అవునూరిసతీష్ జిల్లానాయకులు ఏదుల్ల శంకరయ్య,మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ఆషాడపు ముఖేష్ డిమాండ్ చేశారు.మంగళవా రం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వైద్యా ధికారి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదా వరిఖనిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి అనుమతి లేని స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేస్తే, జి ల్లా వైద్య అధికారి అన్న ప్రసన్న పై అనుచిత యా జమాన్యం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా జి ల్లా వైద్యాధికారిపైఅక్రమంగా కేసునమోదుచేయించ డం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. జిల్లా అధికారి గా తాను విధి నిర్వహణలో అన్ని ఆసుపత్రులను సందర్శించే అధికారం ఉం దని, జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండా ప్రైవే ట్ ఆస్పత్రులను నిర్వహించడం, అనుమతి లేకుం డానే అల్ట్రా స్కానింగ్ వంటి యంత్రాలను వాడ డంతో పేద ప్రజలపై ఎంతో భారం పడుతుందని ఆరోపించారు. ఉన్నతమైన జిల్లా వైద్యాధికారి పై నే ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడం పట్ల ప్రభుత్వ అధికారులపై వారికి ఉన్నటువంటి చిత్తశుద్ధి అర్థం అవుతుందని స్ప ష్టం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులతో పా టు ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవినీతి అవకతవకతలు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంటుం ది అని అందుకే వారు అన్ని ఆసుపత్రులను తని ఖీ చేసి లోపాలను సరిదిద్దుతారని తెలిపారు. కా నీ ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం సిండికేట్ గా మారి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇ ష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల ను నిలువ దోపిడీ చేస్తున్నారనివారుఆవేదన వ్య క్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే పరీక్షల పేరుతో వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అలాంటి ప్రైవేట్ ఆస్పత్రుల పై తనిఖీలు చేస్తే జీర్ణించుకోలేని సిండికేట్ గా మా రిన ప్రైవేటు ఆసుపత్రిలో యాజమాన్యం ఏకంగా జిల్లా అధికారి పైనే అక్రమ కేసు నమోదు చేయ డం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు మేల్కో వాలని పిలుపునిచ్చారు.

# డిగ్రీ ప్రవేశాల కోసం డోర్ టు డోర్ క్యాంపెయినింగ్



మంథని టౌన్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్ ) రానున్న 2025-26 విద్యా సంవత్సరానికి గాను మంగళవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వివిధ బృందాలుగా ఏర్పడి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులు అయిన విద్యార్థులను కలిసి డిగ్రీ ప్రవేశాలను పెంచేందుకై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని, కళాశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. అలాగే కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలు తెలియజేస్తూ ,దోస్త్ అడ్మిషన్ కు కావలసిన ధ్రువపత్రాలను తయారు చేసుకోవాలి విద్యార్థులకు సూచించారు.

# స్వచ్ఛందంగా వ్యాపార సంస్థల బంద్

- అనంతరం బైక్ ర్యాలీ విజయవంతం



పెద్దపల్లి,ఏప్రిల్29(నినాదం): కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్య చేసారని పెద్దపల్లి పట్టణ ప్రజలు పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ఖండిస్తూ సంతాపంగా మంగళవారం వ్యాపార సంస్థల బందు చేసి అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే దాడిలో గాయపడ్డ వారిని త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని ఈ దాడిలో నిరసనగా మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపార వర్గాలు కూడా లాక్ డౌన్ మాదిరిగా సంపూర్ణ బందును నిర్వహించి విజయవంతం చేశారు. సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదని, తీవ్రవాదాన్ని అణిచివేయాలని, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఈ బందుకు సహకరించిన పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న వివిధ యూనియన్ సభ్యులకు ప్రతి షాప్ యజమానికి మరియు కూరగాయల మార్కెట్ పెద్దపల్లి ఆటో ఓనర్లకు ఆటో యూనియన్ కు లారీ,వ్యాన్ యజమానులకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ లో చేరని మాకు సహకరించిన సంఘాలకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున పెద్దపల్లి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మే 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కరి రాక

- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు మే 5వ తేదీన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి రానున్నారు. 363 జాతీయ రహదారి ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా కాగజ్ నగర్ క్రాస్ రోడ్ వద్ద సభాస్థలి, హెలిప్యాడ్ స్థలాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ మణి కుమార్, స్థానిక ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3500 కోట్ల అంచనాతో మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల గుండా వెళ్తున్న ఈ జాతీయ రహదారి వలన మారుమూల ప్రాంతాలన్ని అభివృద్ధి చెందాయని తెలిపారు. జాతీయ రహదారి ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మే 5న సోమవారం వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్, జిల్లాకు చెందిన శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చ రాష్ట్ర కో ఆర్డినేటర్ గోలెం వెంకటేష్, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్, చిప్పకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అగర్వాల్ మల్లికార్జున్, కొప్పుల శంకర్, చిలువేరు ప్రవీణ్, తూడురు కృష్ణ, మాజీ ఎంపిటిసి బికాస్ ఘరామీ, తిరుపతి, నూనె సంపత్, సుమిత్, సౌరబ్ ధాత్రక్, రావుల నరేష్, పిప్పిరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



చెన్నూర్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): బాధితులు పోగొట్టుకున్న 05 మొబైల్ ఫోన్ లను చెన్నూరు పట్టణ సిఐ దేవేందర్ రావు అందజేశారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు అందోళన చెందవద్దని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సి.ఈ ఐ ఆర్, సాఫ్టవేర్ సహాయముతో రికవరీ చేసి ఇట్టి ఫోను చరవాణీలను సంబంధిత వ్యక్తులకు అప్పగించటం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎవరైనా మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారు పోలీస్ స్టేషన్ నందు కానీ సీ ఈ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికిన యెడల అట్టి మొబైల్ ఫోన్స్ ను సంబంధించిన పోలీస్ స్టేషన్ లో బాధ్యతాయుతంగా అప్పగించవలసిందిగా సిఐ దేవేందర్ రావు తెలిపినారు. ఈ మొబైల్ ఫోన్స్ ను కనుక్కోవడం లో సహకరించిన సిబ్బంది గన్ మెన్ జయకృష్ణ, సీసీ టీ ఎన్ ఎస్ రైటర్ జీవన్ రావు మరియు హోంగార్డ్ ఖదీర్ లను సిఐ దేవేందర్ రావు అభినందించారు.

## మానవత్వం చాటిన పాతర్ల నాగరాజు



చెన్నూరు, ఏప్రిల్ 29( నినాదం న్యూస్ ): : నిరుపేద కుటుంబానికి చెందిన ఓ వ్యక్తికి ఆపదురావడంతో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతర్ల నాగరాజు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటారు చెన్నూర్ పట్టణం టౌన్ 8వార్డ్ కు చెందిన సతేంద్రపు వంశీ న ఈనెల 7న రోజున కూలీ పనికి వెళ్లి మామిడి కాయలు కోస్తుండగా చెట్టు పైనుండి జారి కిందపడ్డాడు. దీంతో ఆయనకు వెన్నుపూస కు దెబ్బ తాకింది. కరీంనగర్ మెడికేర్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా వెన్ను పూస వీరిగి నరానికి తాకింది. వెంటనే ఆపరేషన్ చెయ్యాలనీ డాక్టర్ చెప్పారు. రూ. 4లక్షల వరకూ ఖర్చు అవుతుందనీ తెలిపారు. చెన్నూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతర్ల నాగరాజు గారికి తెలుపగ తనవంతు గా 5000 వారి ఇంటికి వెళ్లి మంగళవారం వంశీ తల్లికి ఇవ్వడం జరిగింది. దీంతో నాగరాజుపై పలువురు ప్రశంసలు కురిపించారు. దాతలు ఉంటే మీకు తోచినంత సహాయం చేయగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## వడ్డీ వ్యాపారస్తుల ఇండ్లలో పోలీసుల సోదాలు

- పదిమంది పై కేసులు నమోదు
- 11 లక్షల నగదు పలు డాక్యుమెంట్లు సీజ్

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పోలీసులు మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలో అధిక వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారం చేస్తున్న పలువురి ఇండ్లలో సోదాలు చేశారు. ఈ సోదాల్లో పదిమందిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, వారి నుండి 11 లక్షల రూపాయలు సీజ్ చేసినట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. వీరి నుండి బ్యాంక్ చెక్స్,ల్యాండ్ డాకుమెంట్స్, బాండ్ పేపర్స్,ప్రామిసరీ నోట్స్,ఏటీఎం కార్డ్స్ స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ వడ్డీ వ్యాపారం లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఏఎస్పీ హెచ్చరించారు. ఈ సోదాల్లో ఆసిఫాబాద్ సబ్ డివిజన్లోని నలుగురు సీఐ లు, 8 మంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండరెడ్ల గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి తుమ్మల

- గిరిజన కొండారెడ్ల గ్రామాలకు మహర్దశ
- మంత్రి తుమ్మల చొరవతో తీరిన రహదారి కష్టాలు
- నూతన బ్రిడ్జిలను ప్రారంభించిన మంత్రి తుమ్మల





**దమ్మపేట, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పూసుగూడెం గ్రామానికి వెళ్లే మార్గంలో నాలుగు కోట్ల 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మూడు బ్రిడ్జిలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం పూసుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసించే కొండారెడ్ల గిరిజన గ్రామాలకు ఏళ్ల తరబడి సరైన రోడ్డు సదుపాయం లేక విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడేవారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని జనవరి నెలలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకుని కలవట్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నేడు బ్రిడ్జిలను ప్రారంభించడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ఆయా గ్రామల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేశామని అలాగే బీటి రోడ్డు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం మరియు రోడ్డు నిర్మాణం చేపట్టాడానికి ఫారెస్ట్ అధికారులు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ మరియు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గిరిజన కుటుంబాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, రహదారి ఏర్పడిన సందర్భంగా గ్రామంలో గిరిజనులకు అత్యవసర చికిత్స నిమ్మిత్తం ఆసుపత్రికి వెళ్ళడానికి రెండు అంబులెన్సులు ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**కొండరెడ్ల జీవనోపాధి కొరకు యూనిట్ల మంజూరు..**

కొండరెడ్ల గిరిజనులు జీవన ఉపాధి పెంపొందించుకొని కుటుంబాలను పోషించుకోవడానికి గత సమావేశంలో దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సిస్టంను, తుమ్మల నారాయణమ్మ, యాట్ల కాంతారెడ్డి కుటుంబాలకు మరియు తేనెను సేకరించి అమ్ముకోవడానికి 45 వేల రూపాయల విలువగల తేనే తయారీ బాక్సులు ఐదుగురికి 9 బాక్సుల చొప్పున అందించి వారికి తేనె సేకరణ గురించి శిక్షణ బ్యాంబో క్రాఫ్ట్ తయారీ శిక్షణ ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో 250 కోట్ల వ్యయంతో మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణానికి సీఎం ఒప్పుకున్నందున 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందని ఆ భూమిని సేకరించి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల శంకుస్థాపన త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పూసుకుంట గ్రామంలోని గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు 12 మంది రైతులకు అందించామని, ఐటీడీఏ ద్వారా కరెంటు మరియు మోటార్లు పదిమందికి అందించి, పంటల రక్షణకు కంచె ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయిల్ ఫామ్ తోటలు పెరగగానే అంతర్ పంటలుగా కూరగాయల మొక్కలు, మునగ చెట్లు వేసుకునేలా సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, రాజీవ్ యువ వికాస పథకానికి 19 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారని, వెదురుతో తయారు చేసే కళాఖండాల శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పిఓ బి.రాహుల్, శిక్షణ కలెక్టర్ శర్మ, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధుసూదన్, మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కోయల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, చిన్నంశెట్టి యుగంధర్, దిశా కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, డిపిఓ చంద్రమౌళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలరావు, ఎస్సీ ఎన్పీడీసీఎల్ రమేష్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో రామలక్ష్మి, మిషన్ భగీరథ ఈ ఈ నళిని, పి ఆర్ డి ఈ చంద్రమౌళి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి నరేష్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎస్ ఓ ఉదయ భాస్కర్, జేడీఎం హరికృష్ణ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ డిశ్చార్జ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి వర్గాలు ఆ బాలుడిని మంగళవారం డిశ్చార్జ్ చేసి రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాయి. డిసెంబర్ 4న పుష్ప–2 చిత్రం చూసేందుకు శ్రీతేజ్ తల్లిదండ్రులతోపాటు సంధ్య థియేటర్‌కు వెళ్లాడు. అక్కడ జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ్ తల్లి రేవతి మృతి చెందగా.. ఆ బాలుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. 4 నెలల 25 రోజులపాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు.

# నిందితుల వద్దకే న్యాయమూర్తి

**: ప్రజల ప్రశంసల వెల్లువ**



**నిజామాబాద్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** న్యాయం కోసం బాధితులు కోర్టులను ఆశ్రయిస్తుంటారు. కోర్టుల్లో ఎలాగైనా న్యాయం జరుగుతుందని వారు భావిస్తుంటారు. తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కుతారు. బాధితులైనా, నిందితులైనా కోర్టుకు రావాల్సిందే. నేరం రుజువైతే శిక్ష పడటం ఖాయం. కానీ ఓ కేసులో నిందితులుగా ఉన్న వారి వద్దకు న్యాయమూర్తి నడిచి వస్తే.. ఇది పెద్ద సంచలనమే అవుతుంది. ఇప్పుడు మనం చెప్పుకోబోయేది కూడా ఇలాంటి ఘటనే. నిజామాబాద్ జిల్లా భోదన్ కోర్టు ప్రాంగణంలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తమ కోసం స్వయంగా న్యాయమూర్తే రావడంతో ఆ నిందితులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగింది. కోర్టులో తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తి... నిందితుల వద్దకు రావడానికి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండలం రాయకుర్‌కు చెందిన సాయమ్మ, గంగారాం అనే దంపతులపై కోడలు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి తరచూ ఆ దంపతులు కోర్టు హాజరవుతుండేవారు. అదే విధంగా రెండు రోజుల క్రితం కూడా ఆ వృద్ధ జంట కేసు నిమిత్తం భోదన్ కోర్టుకు వచ్చారు. అయితే వారు నడవలేని స్థితిలో ఆటోలో కోర్టు ప్రాంగణానికి వచ్చారు. ఇక్కడే అనూహ్య ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నడవలేని స్థితిలో కోర్టుకు వచ్చిన విషయం జేఎఫ్‌సీఎం న్యాయ మూర్తి సాయి శివ దృష్టికి వచ్చింది. దీంతో వారి పరిస్థితిని చూసి చలించిపోయిన సదరు న్యాయమూర్తి బెంచ్ వదిలి స్వయంగా వారి వద్దకు నడుచుకుంటూ వచ్చారు. కోర్టులో ఉండాల్సిన న్యాయ మూర్తి అలా తమ ముందుకు రావడంతో ఆ వృద్ధ దంపతులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. దంపతులు వద్దకు వచ్చిన జడ్జి.. కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతా విన్న న్యాయమూర్తి బాధితుల తప్పేమీ లేదని నిర్ధారించుకుని కేసును కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ వృద్ధ జంట పట్ల న్యాయమూర్తి వ్యవహరించిన తీరు పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ఇలా ఉంటే తప్పకుండా న్యాయమే గెలుస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా తమ వద్దకు స్వయంగా న్యాయమూర్తి రావడంతో వృద్ధ దంపతుల ఆనందం అంతా ఇంతా కాదు. తమ బాధను గుర్తించి.. తమ తప్పేమీ లేదని కేసును కొట్టివేయడంపై కూడా వారు హర్షం వ్యక్తం చేశారు.

NINADAM CINEMA



# ఆ సినిమాలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే ఫిక్స్

యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తన అందం, నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమా హిట్ అందుకోకపోయిన.. బోర్సే యాక్టింగ్‌కు మాత్రం మంచి మార్కులో పడ్డాయి. దీంతో ఆఫర్లు కూడా వస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. రౌడీ హీరో విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ మూవీ 'కింగ్‌డమ్'. వేసవి కానుకగా రానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా, 'కింగ్‌డమ్' చిత్రంలోని మొదటి పాట ప్రోమో అప్‌డేట్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ ఒక రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై ఒక అమ్మాయితో కలిసి కూర్చుని, వేగంగా దూసుకుపోతున్న రైలు వైపు చూస్తూ కనిపించారు. ఇందులో హీరో అండ్ హీరోయిన్ ఇద్దరూ కూడా బ్యాక్ నుంచి కనిపించడంతో అందరిలో హీరోయిన్ ఎవరై ఉంటారు అనే సందిగ్ధం మొదలైంది. అయితే.. ఇదే అప్‌డేట్ భాగ్యశ్రీ బోర్సే కూడా తన ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టడంతో హీరోయిన్ ఎవరూ అనే విషయంలో నెటిజన్లతో పాటు ఫ్యాన్స్‌లో క్లారిటీ వచ్చింది. ఇక ఈ సినిమా ఫస్ట్ సింగిల్ ఈరోజు రాబోతున్నట్లు ప్రకటించారు. ప్రజెంట్ ఈ పోస్టర్‌కు నెట్టింట విశేష స్పందన లభిస్తుంది.

# హీరోల కోసం త్రివిక్రమ్ చూపు

**- వెంకటేశ్‌తో చేస్తాడన్న ప్రచారం**



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పైనే అందరి చూపు ఉన్నా..ఆయన చూపు ఎవరి వైపు అన్నదే ఇప్పుడు చర్చ. నిత్యం పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలతో త్రివిక్రమ్ కాంపౌండ్ కళకళలాడేది. కానీ ఇప్పుడు వెలవెల బోతోంది. త్రివిక్రమ్ తో సినిమా చేసేందుకు హీరోలు దొరకని పరిస్థితి. హీరో అంటే ఇక్కడ స్టార్ హీరోలండి బాబు. ఈ పరిస్థితి రావడానికి కారణం కూడా మన గురూజీనే. కేవలం స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు చేస్తానని పట్టుబడతాడు. అదే దెబ్బ కొట్టేసింది. ఎందుకంటే స్టార్ హీరోలు అందరూ పాన్ ఇండియా బడ్జెట్ లో చేసేస్తున్నారు. పైగా రియలస్టిక్ సినిమాలకే జెండా ఊపుతున్నారు. క్లాస్ సినిమాలు తీసే త్రివిక్రమ్ కు ఇది అడ్డంకిగా మారింది. బన్నీతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినా.. అది ఇప్పట్లో ఉండేలా కనిపించలేదు. అట్లీ మూవీ అయ్యాకే ఉంటుంది. దానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. అప్పటి దాకా ఖాళీగా ఉండటం కన్నా వెంకటేశ్ తో తీస్తే బెటర్ అంటున్నారు. కానీ దానికి త్రివిక్రమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావట్లేదు. త్రివిక్రమ్ తో చేయడానికి వెంకీ సిద్ధంగానే ఉన్నాడు. ప్రస్తుతం భారీ హిట్ తో ఖాళీగా ఉన్నాడు. కాబట్టి వెంకీతో మూవీ చేసి తానేంటూ త్రివిక్రమ్ నిరూపించుకుంటే బెటర్ అంటున్నారు ఆయన ఫ్యాన్స్. వెంకీ నటించిన ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు త్రివిక్రమ్ డైలాగులు రాశాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్ పెద్ద హిట్. కాబట్టి మళ్లీ ఓ మూవీ చేస్తే బాగుంటుందని వీరి ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్రివిక్రమ్ ఏం చేస్తాడో చూడాలి.

# వరుణ్ తేజ్..మేర్లపాక కాంబోలో మూవీ



బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ తో డౌన్ ఫాల్ లో ఉన్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మట్కా మొదటి ఆటకే మకాం సర్దేసింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని కథలపై దృష్టి పెట్టిన ఈ మెగా హీరో యంగ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ర్మిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజ్ అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని ఆచార్య సెట్ లో జరుగుతుంది. సినిమాలో వచ్చే ఐటమ్ సాంగ్ కోసం అక్కడ నిర్మించిన ప్రత్యేక సెట్స్ లో సాంగ్ షూట్ చేస్తున్నారు. ఈ కోసం హాట్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నారు. హుషారు, బంగార్రాజు వంటి సినిమాలలో మెప్పించిన దక్షా నాగర్కర్ కొరియన్ కనకరాజ్ లో వరుణ్ తేజ్ తో కలిసి ఆడిపాడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వలని భావిస్తున్నాడు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ తైక్వాండో లో ప్రత్యేక శిక్షణ తీసు కుంటున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. మేర్లపాక గాంధీ నెరవేరుస్తాడో లేదో రానున్న రోజుల్లో తెలుస్తుంది.

# హిట్-3తో వస్తున్న నాని



హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి థండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.

# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్

**- 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన**



ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగష్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు.

# ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో కపాడియాకు చోటు



భారతీయ చలనచిత్ర దర్శకురాలు పాయల్ కపాడియాకి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 జ్యూరీలో పాయల్ చోటు దక్కించుకున్నారు. గతేడాది పాయల్ దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్స్ అనే చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ పిక్స్ అవార్డు గెలుచుకున్న విషయం తెలిసిందే. ముంబై, కొంకణ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం మహిళా స్నేహం, ప్రేమ ఆకాంక్షల గురించి రూపొందించబడింది. ఈ సినిమా విడుదలై ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. 30 సంవత్సరాల తర్వాత కేన్స్ ఫెస్టివల్‌లో నిలిచిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అయితే తాజాగా పాయల్ కపాడియా జ్యూరీ మెంబర్‌గా చోటు దక్కించుకుంది. ఈ వేడుకలో ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ అధ్యక్షురాలిగా ఫ్రెంచ్ నటి జూలియెట్ బినోష్ వ్యవహరించనుండగా.. జ్యూరీలో పాయల్‌తో పాటు హాలీవుడ్ నటి హాలీ బెర్రీ, ఇటాలియన్ నటి ఆల్బా రోర్‌వాచర్, కొరియన్ దర్శకుడు హాంగ్ సాంగ్సూ, కాంగోలీస్ దర్శకుడు డైయెడో హమాడి, మెక్సికన్ దర్శకుడు కార్లోస్ రేగాడాస్, ఫ్రెంచ్–మొరాకన్ రచయిత్రి లీలా స్లిమాని కూడా సభ్యులుగా చోటు దక్కించుకున్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741